వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 9, ఆగష్టు , 2023 16 పేజీలు

## నకిలీ విత్తనాలు మందులు విక్రయిస్తే క్రిమినల్ కేసులు



2లో.. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

# యువతా మేలుకో.. ఓటు నమోదు చేసుకో



2 లో..

ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం


ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు

**ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్ :** ఎన్నికల సమయంలో సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది. ఓటు నమోదుతోపాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇదివరకే దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటు నమోదుపై ఎన్నికల సంఘం దృష్టిసారిస్తోంది.

## ప్రభుత్వ కార్యకలాపాల భవనాలకు స్థలాలను గుర్తించాలి

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భవించడంతో ప్రజా అవసరాల నిమిత్తం కార్యకలాపాలను విస్తృత పరిచేందుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.



16లో..

## అంగన్‌వాడీ కేంద్రాలపై పట్టింపేది!

- కేంద్రాల నిర్వహణ అధ్వానంగా మారిందని ఆరోపణలు
- విద్యార్థులు తల్లిదండ్రులు, అధికారులను ప్రశ్నించినప్పటికి నిర్లక్ష్యమేనా ..?
- కలెక్టర్‌ను సంప్రదిస్తామని గ్రామస్తులు హెచ్చరిక

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలపై పట్టింపులేకుండా పోయిందని, పలువురు ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రగతి అంగన్‌వాడీ కేంద్రాలపైనే ప్రచార ఆర్భాటాలే తప్ప విద్యార్థులకు విద్యబుద్దులు చెప్పి అక్షరాస్యతను పెంచిన దాఖలాలు కనిపించడం లేదంటున్నారు.



16 లో..

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



16లో..

## ప్రమాదాలు జరిగితే సత్వర స్పందన

గణపురం, ప్రభాతవార్త : ప్రమాదాలు జరిగితే సత్వరంగా స్పందించేందుకు పోలీసు విపత్తు రక్షక దళాలు పని చేస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువులో 20 మంది సభ్యులతో కూడిన పోలీసు విపత్తు

# నకిలీ విత్తనాలు మందులు విక్రాయిస్తే క్రిమినల్ కేసులు




**వరంగల్ క్రైం ఆగష్టు 08 ప్రభాతవార్త:** దేశానికి అన్నంపెట్టే రైతన్నను దగా చేస్తూ నకిలీతో పాటు గడువు తీరిన పురుగుమందులను విక్రయిస్తున్న మూడు రకాల ముఠాలోని 11 మంది సభ్యులతో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు విక్రయిస్తున్న మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు గీసుగొండ, నర్సంపేట, ఐనవోలు పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసారు. వీరి నుండి 57 లక్షల నకిలీ గడువు తీరిన పురుగుల మందులు, నిషేధిదత గడ్డి మందు, నకిలీ పురుగు మందులు రసయానాలు, ప్రింటింగ్ సామగ్రి, ఒక కారు, స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ గత నెల 24వ తేదిన గీసుగొండ మండలం, మంగళ తండాలోని నిందితుడు ఇస్లావత్ వెంకటేశ్, సునవత్వ వీరన్న నిర్వహిస్తున్న పురుగు మందుల విక్రయ షాపులో తనీఖీలు నిర్వహించగా అందులో గడవు తీరిన పురుగు మందులను అధికారులు గుర్తించడంతో, షాపు ఇద్దరు యజమానులను కేసు నమైదు చేసి విచారించగా కరీంనగర్ జిల్లాకు చెందిన యాలం సదాశిన రెడ్డి గత ఇరువై సంవత్సరాలుగా వివిధ పురుగల మందుల కంపెనీల్లో సెల్స్ ఆఫీసర్గా పనిచేసాడు. ఈ అనుభవంతో నిందితుడు సదాశివ రెడ్డి ప్రభుత్వ అనుమతులతో పురుగు మందులు విక్రయిస్తున్న డీలర్లు, దుకాణాల్లో గడువు తీరిన పురుగు మందులకు కంపెనీలకు తిరిగి పంపిస్తాననె నమ్మబలికి తక్కువ ధరలకు పరుగు మందులను కొనుగోలు చేసి వాటిని తిరిగి కంపెనీలకు పంపకుండా, వాటిని తన నమ్మకస్తులైన మిగితా నిందితుల ద్వారా తెలంగాణలోని వరంగల్. ములుగు, మహబూబాబాద్ జిల్లాకు నిందితుడు సరఫరా చేసేవాడు. నర్సంపేల మహేశ్వం గ్రామంలోని తండాలో నివాసం వుంటున్న నిందితుడు భుక్యా మాత్రు రాథోడ్ ఇంటిపై పోలీసులు దాడులు జరపగా ఎలాంటి ముందస్తు ముందస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా తయారు చేస్తుండగా నర్సంపేట, పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందుల తయారీ భాగంగా వివిధ కంపెనీల పేర్లతో ఏవరికి అనుమానం రాకుండా ఆకర్షణీయమైన లేబుళ్ళను అతికించి రైతులకు విక్రయించేవాడని, ఈ సమాచారంతో టాస్కుఫోర్స్ పోలీసులు, వ్యవసాయ అధికారులు మల్లీకెమ్ ఆగ్రో ఇంబస్ట్రీపై దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్లు చేసారు. ఈ సుమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, నర్సంపేట ఏసీపి తిరుమల్ పాల్గొన్నారు. కేటుగాళ్ళను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన టాస్కోఫ్ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు మధుసూదన్, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, అల్లం రాంబాబు, జి,బాబూలాల్, పవన్ కుమార్, పెండ్యాల దేవేందర్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ములుగు ఏరియా ఆసుపత్రిలో ఎందుకింత నిర్లక్ష్యం

**కాలు విరిగిన మాజీ ఎంపీపీ ఆశాడపు దేవెందర్**

**సిమెంట్ పట్టి వేసి ఆసుపత్రిలో అడ్మిషన్ చేసుకోని వైనం**

**అడ్మిషన్ చేసుకొమ్మని రిక్వెస్ట్ చేసిన బయటకు పంపిన వైద్యుడు**

**ఇంటికి కారు లో వెళుతుండగా షార్ట్ సర్క్యూట్ తో మంటలు**

**అదృష్ట వశాత్తు ప్రాణాపాయం నుండి బయట పడ్డ వైనం**

**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు ఇలా ఉంటే కింది స్థాయి సిబ్బంది సైతం రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తుండటంతో రోగులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్నారు. ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత మంది వైద్యులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ రోగులకు సేవలందిస్తుండగా, మరికొంత మంది వైద్యులు మాత్రం తమ విధుల పట్ల ఎంతో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన అధికారి మాత్రం తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల వైద్యులు గాని, కిందిస్థాయి సిబ్బంది గాని ఎంతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి సేవలందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ములుగు జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఆశాడపు దేవెందర్ పరిస్థితి. తెలిసిన వివరాల ప్రకారం.., రామంజపురం శివారులోని నారాయణ గిరి పల్లె గ్రామానికి చెందిన ఆశాడపు దేఎందర్ గత నాలుగు రోజుల క్రితం తన ఇంటివద్ద కాంపౌండ్ వాల్ పనిచేస్తుండగా ఇటుక కాలుమీద పడి కాలు జారీ మలుచుకపోయింది. కాలుకు మామూలుగా దెబ్బ తగిలిందని అనుకున్న తను స్థానిక వైద్యుడిని ఆశ్రయించి చికిత్స చేయించుకున్న తగ్గలేదు. దీనితో కాలు వాపు ఎక్కి బాధా ఎక్కువ కావడంతో ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ఆయన చికిత్స కోసంములుగు ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. అప్పటికి ఆర్థోపెడిక్ డాక్టర్ విధులకు రాకపోవడంతో అవస్థ ఎక్కువగా అవుతుండటంతో ఓపి డాక్టర్ను కలిసి ఎక్స్రే తీయించగా కాలు విరిగినట్లు రిపోర్టు వచ్చింది. ఉదయం నిర్దేశిత సమయంలో విధులకు రావాల్సిన ఆర్థోపెడిక్ డాక్టర్ 11.15 నిమిషాలకు ఆసుపత్రికి వచ్చాడు. అప్పటికే ఆర్థో రోగులు చాలా మంది ఉండటంతో దేవెందర్ కాలు అవస్త ఉంది సార్, అని చెప్పినా కూడా సదరు డాక్టరు స్పందించక పోగా లైన్లో రావాలని, దురుసుగా ప్రవర్తించాడు. అనంతరం పరీక్షించిన డాక్టర్ ఆరోగ్య శ్రీ కౌంటర్ వద్దకెళ్లి రిజిస్ట్రేషన్ కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని రమ్మని చెప్పగా విరిగిన కాలు అవస్థతతోనే వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకొని తిరిగి డాక్టర్ వద్దకు పోగా, మళ్లీ కేర్ షీట్ రాయించుకొని రాపో అని పంపించాడు. అక్కడికి వెళ్లి నర్సులను అడుగ్గా మేమేందుకు కేర్షీట్ రాస్తం డాక్టర్ రాస్తాడు కదా అనడంతో బాధితుడు తిరిగి మళ్లీ అవస్థతోనే డాక్టర్ వద్దకు వచ్చి ఏమిటీ సార్, ఎందుకు ఇలా ఇబ్బంది పెడుతున్నారని అడగ్గా, కట్టుకట్టే గది రూం నెంబర్ 19 వద్దకు వెళ్లు అని చెప్పగా దేవెందర్ నానా యాతనపడుతూ రూం నెంబర్ 19 కు వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత వచ్చిన డాక్టర్ కాలును పరీక్షించి సిమెంట్ పట్టి వేసి ఇంటికి వెళ్లిపోండని అన్నాడు. కాలు విరిగి నడవలేని స్థితిలో బాధతో ఉన్న పేషంట్ను ఆసుపత్రిలో కనీసం వారం రోజులైన ఇన్పెషంట్గా ఉంచుకొని చికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే డాక్టర్ను బాధితుడు కాలు విరిగి ఉంది, అవస్త అవుతుంది, ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోండని ప్రాథేయపడినా పట్టించుకోకుండా బెడ్లు ఖాళీ లేవని ఇంటికి వెళ్లిపోమ్మని దబాయించాడు. చేసేది ఏమిలేక కారు తెప్పించుకొని అందులో ఎక్కి ఆసుపత్రి బయటకు రాగా డ్రైవర్ కారును రోడ్డు ప్రక్కన ఆపి బ్రెడ్డు, పండ్లు తీసుకు వచ్చేందుకు వెళ్లాడు. పేషంట్ మాత్రం కారులలోనే ఉన్నాడు.

ఇదే సమయంలో కారు ఇంజన్లో మంటలు చెలరేగి మంటలు ఎగిసి పడటంతో చుట్టు ప్రక్కల ఉన్న ఆటో డ్రైవర్లు గమనించి కారులో నుండి దేవెందర్ను బయటకు తీశారు. విషయం తెలుసుకొని ములుగు సిఐ రంజిత్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి వచ్చి మంటలు ఆర్పించి పేషంట్ను ఆటో మాట్లాడి నారాయణగిరి పల్లెకి పంపించాడు. ప్రస్తుతం సదరు పేషంట్కు సరైన వైద్యం లేక అవస్థలు పడుతున్నాడు. అదృష్టం బాగుండి ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. స్థానికులు, పోలీసులు స్పందించి కారులో నుండి పేషంట్ను బయటకు తీయకుంటే ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులని కుటుంబ సభ్యులు వైద్యశాఖ ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రి రికార్డు ప్రకారం పేషంట్ ఆసుపత్రిలోనే ఉండాలి, కాని డాక్టర్ తీరుతో పేషంట్ను ఇంటికి పంపించడం ఎంత వరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. కాగా ఇందుకు బాధ్యులైన వైద్యుడిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని దేవెందర్ డిమాండ్ చేశారు. డాక్టర్ కావాలని తనను ఇబ్బంది పెట్టాడని, కాలుకు వేసిన సిమెంట్ పట్టి సరిగా వేయకపోవడంతో ఊడిపోతున్నందున పరిస్థితి మొదటికి వచ్చిందని ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు మానవత్వంతో వైద్యం చేసి, ప్రజల మనసులో కనిపించే దేవుళ్లుగా నిలిచిపోవాలని బాధితుడు ఆశాడపు దేవెందర్ కోరారు. ఈ క్రమంలో తన అవస్థను, డాక్టరు వ్యవహరించిన తీరును, ఆసుపత్రి నుండి బయటకు పంపించిన విషయాన్ని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టికి తీసుకువెళ్లినా ఆయన స్పందించలేదని దేవెందర్ తెలిపారు.






# యువతా మేలుకో..ఓటు నమోదు చేసుకో

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆరెండ్రోజుల పాటు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక బిఎల్ఓలు (బూత్స్థాయి అధికారి) అందుబాటులో ఉంటారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండితే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లినవారు, చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం-7, జాబితాలో పేరు ఉండి చరవాణి, ఇంటి నెంబర్, తల్లి తండ్రి పేర్లతో పాటు ఇంకా ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు వీలుగా ఫారం-8 బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయి. నమోదుకు వెళ్లేవారు వెంట ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి.

**సెప్టెంబర్లో మరోసారి...**

ఈనెలలో చేపట్టే కార్యక్రమంలోనూ ఎవరైనా తప్పిపోతే...వారికి సెప్టెంబర్ 2,3 తేదీల్లో బిఎల్ఓలు మరోసారి పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. వారి వద్ద ఉండే ఓటు జాబితాను పరిశీలించుకోవచ్చు. తమపేరు ఉందా లేదా అనేది చూసుకోవచ్చు. ఏదైనా కారణంతో పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా విడుదల చేస్తారు.

# విద్యా వ్యవస్థపై సర్కార్ నిర్లక్ష్య ధోరణి

**బివిఎఫ్ మండల కన్వీనర్, గడ్డం ప్రవీణ్ కుమార్**

**గోవిందరావుపేటప్రభాతవార్త**

విద్యా వ్యవస్థ పై సర్కారు నిర్ల్యక్ష ధోరణి అవలంబిస్తుందని బివిఎఫ్ మండల కన్వీనర్ గడ్డం ప్రవీణ్ కుమార్ హన్మకొండ పబ్లిక్ గార్డెన్లో నిర్వహిస్తున్న బహుజన విద్యార్ధి గర్జన సభకు విద్యార్దులు బయలుదేరి వెళ్లారు. వెలుతున్న విద్యార్ధులను ఉద్దేశించి ప్రవీణ్ మాట్లాడుతూ .. బహుజనులు పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా విఫలమయ్యిందని, ఉద్యమకాలంలో కేసిఆర్ ఇచ్చిన కేజీ టూ పీజీ హామి నినాదం పత్తాకు లేదు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు కమిషన్ సిఫార్సు చేసింది. కానీ తెలంగాణ స్వరాష్ట్రంలో విద్యావ్యవస్థ పై సర్కార్ తన నిర్లక్ష్య ధోరణిని చాటుకుందని, ఇక మృత్యు నిలయాలుగా వసతి గృహాలు, సమస్యల నిలయాలుగా సర్కారి బడులు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి, ఇకనైనా తెలంగాణ విధ్యార్ధులు , ప్రజలు ఆలోచించి ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వ బంది అయిన విద్యావ్యవస్థను పరిక్షించి పేద, మధ్యతరగతి బిడ్డలైన బహుజనులకు నాణ్యమైన చదువు అందించడమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ, రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో అలుపెరుగకుండా పోరాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్, అసెంబ్లీ నాయకులు, మరియు మండల నాయకులు, మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

एन एस सी
NSC

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram T9/PU31/PU1 and Paddy RNR 15048/BPT 5204 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 09.08.2023, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 24.08.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 24.08.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg(BG &paddy)/NSC-HYD/2023-24/**
**Date: 08.08.2023**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**


# యువతి ఆత్మహత్యాయత్నం



**గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

తనను వివాహం చేసుకోవాలంటూ ప్రియుడి ఇంటి ముందు నిరసన తెలిపిన యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. అప్పటికే రెండు రోజుల క్రితం ఆమె ప్రేమించిన యువకుడు కూడా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా యువతి కూడా మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గూడూరు శివాలయం వీధికి చెందిన కార్తిక్ అనే యువకుడు తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మ బలికి ఇప్పుడు తప్పించుకు తిరుగుతున్నాడంటూ గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన హెచ్చు ప్రభావతి అనే యువతి ఈనెల 5న కార్తీక్ ఇంటిముందు బైఠాయించి నిరసన తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేసిన విశయం తెలిసిందే. కాగా వరంగల్‌లోఉన్న కార్తీక్ ఈ విశయం తెలుసుకొని అదేరోజు రాత్రి నర్సంపేట ప్రాంతంలో ఆత్మహత్యాయత్నం చేసాడు. విశయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేటకు వెళ్లి కార్తీక్‌ను నర్సంపేట లోని ఓ ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయిస్తున్నారు. ఓ వైపు అతను కోలుకుంటుండగానే ఇంతలో మంగళవారం ఉదయం ప్రభావతి కూడా ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆమెను వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రిలో చూపించి అక్కడి నుండి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి ఓ లేఖను కూడా రాసి పెట్టగా దానిని యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు అందజేసారు. తనను వివాహం చేసుకోకుండా కార్తిక్ తల్లిదండ్రులతో పాటు అతని సమీప బంధువులు కూడా అడ్డుపడుతున్నారని, తన ఆత్మహత్యకు వారే కారకులంటూ ఆ లేఖలో పేర్కొంది. ప్రేమ పేరుతో ఇద్దరు యువతియువకులు ఆత్మహత్యా యత్నాని పాల్పడిన సంఘటన స్థానికంగా ఆయా సామాజిక వర్గాల్లో కలకలం రేపింది.

# నేరాలు-దారుణాలు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన సలేంద్ర రమణాచారి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూపాయలు 5500 అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్, కూస సుదర్శన్, వెంకట్‌రెడ్డి, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, పెండ్లి మల్లయ్య, పెంతల రాజు, చాపల మదూకర్, సూరయ్య, కర్ణాకర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి

**- టిపియూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాలాజీరావు**



**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీ రావు అన్నారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10న వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఏకశిల పార్కులో ధర్నా చేపట్టానున్నారు. ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను వివిధ పాఠశాలల్లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులు నేటికి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అంతేగాక ఉపాధ్యాయులకు సంబందించి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. అంతేగాక సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు గొడుగు శ్రీనివాస్, తంగళ్లపల్లి రమణయ్య, పర్వత రమణారావు, రవికుమార్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త మృతి పట్ల ఎమ్మెల్యే విచారం



**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ ఉప్పరిలక్ష్మి భర్త, వెంకన్న మృతిపట్ల నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో వెంకన్న సోమవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం గ్రామానికి చేరుకొని వెంకన్న మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా వెంకన్న ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే పెర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. వెంకన్న మరణం ఎంతో లోటన్నారు. కుటుంబానికి ఎమ్మెల్యే తనవంతుగా రూపాయలు లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, వెంకన్న, శ్రీనివాస్, మల్లయ్య, కుమారస్వామి, రాంబాబు, కేశవరెడ్డి, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## గాయపడ్డ బాధితుడికి దొంతి పరామర్శ



**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఎల్లాయిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జినుకల కనుకమల్లును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం పరామర్శించారు. భూతగాదాలు, పాత పక్షలను దృష్టిలో ఉంచుకొని ఇదే గ్రామానికి చెందిన కర్రె రాజు అనే వ్యక్తి దాడి చేయగా కనకమల్లుకు తీవ్రగాయాలైన విషయం తెలిసిందే ఈ మేరకు హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకొని బాదితున్ని పరామర్శించి ఆయన యొక్క ఆర్థిక పరిస్థితిపై మాట్లాడి భరోసా కల్పించారు. వీరి వెంట జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెషన ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## మహాపడావ్‌ను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు**



**నెక్కొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధనాలకు నిరసగా ఈ నెల 9-10 తేదీలలో జరుగు మహాపావ్ ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటియూసి వరంగల్ జిల్ల అధ్యక్ష కార్యదర్శులు కందిక చెన్నకేశవులు, గన్నారపు రమేష్ అన్నారు. మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలో మహా పడవు పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం ముందు నుండి నేటి వరకు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఈ రోజు నాలుగు కోడులుగా విభజించి హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి చట్టాలను చేస్తున్నటువంటి ఈ కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకొచ్చేందుకే కార్మిక కర్షక లోకం మహాపడావ్‌లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతం ఎల్లస్వామి, ఐలయ్య, ముత్యాల శ్రీలత, రఫియా, మైదం యాకయ్య, ఎండి. ఫయాజ్, నీరటి రజిత, సావిత్రి, దబ్బెట వీరయ్య, బాగతి బిక్షపతి, సింగం వెంకటలోక్ష్మి, రేణుక, పిట్టల బుచ్చయ్య, దెబ్బట వెంకటమ్మ రవళి, కవిత పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని భూపతి మల్లంపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన డ్యాగల శ్రీకాంత్(24) భూపతి మల్లంపల్లి గ్రామంలో టూ వీలర్‌పై వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ ఢీకొనగా తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ పేర్కొన్నారు.

## గృహలక్ష్మీ పథకానికి గడువు పొడిగించాలి

**మీసేవా కేంద్రాల్లో అధిక రసుములు**

**యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్**

**మంగపేట ఆగస్టు8, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తుల గడువును పొడిగించాలని మండల ప్రజలు కోరుతున్నారని, కులం, నివాసం, ఆదాయం గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు అప్లై చేసుకో లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సర్టిఫికెట్‌లు లేక చాలా మంది గృహలక్ష్మీ పథకం ఎలా ధరఖాస్తు చేసుకోవాలో, ఏమేమి సర్టిఫికెట్‌లు పెట్టాలో కూడా తెలియడం లేదు. జిల్లా కలెక్టర్ గృహ లక్ష్మీ పథకానికి మరో వారం రోజులు గడువు పొడిగించాలని జిల్లా యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

జిల్లా కలెక్టర్ గడువు పొడిగించడం వల్ల నిరుపేద ప్రజలు కూడా గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుందని. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రతీ ఒక్కరూ ధరఖాస్తు చేసుకునేలా గడువు కావాలని అర్హులైన వారందరూ ధరఖాస్తులు చేసుకుంటారని ప్రజలు కోరుతున్నారు. మీసేవా కేంద్రాల్లో కూడా అప్లై చేసుకునేందుకు రూపాయలు 200నుండి 300వందల వరకు తీసుకుంటున్నారని ప్రజలు తెలుపుతున్నారని అధికారులు ఈవిషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నట్లు నరేష్ తెలిపారు. ప్రజలు తెలియక పాత సర్టిఫికెట్‌లు పెట్టి కూడా తహశీల్ధార్ కార్యాలయంలో ఇస్తున్నారు. వీరిని కూడా అర్హులుగా ప్రకటించాలని అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఇంటి స్థలాలు ఉన్నా ఎలాంటా ఆధారాలు లేవు ఒక్క ఇంటి పన్ను రశీదు మాత్రమే ఉన్నాయని వారిని కూడా ప్రభుత్వం గృహలక్ష్మీ పథకానికి ఎంపిక చేయాలని ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరినీ అర్హులుగా ప్రకటించి వారికి ఈపథకాన్ని అందేలా చూడాలని నరేష్ కాంగ్రేస్ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు.

## జన్నెకిడిసిన గోవులు.. జనాలకు వెతలు..!

**-రోడ్లమీద గోవుల హల్‌చల్**



**(పరకాల-ప్రభాతవార్త)**

ఆ గోవులను యజమానులు జన్నెకిడిసి పెట్టారు.అవి రోడ్ల మీద యథేచ్ఛగా సంచరిస్తూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు.ప్రధాన రహదారుల్లో ద్విచక్ర వాహనాలపై వచ్చిన వారు బైక్‌కు అమర్చుకున్న కూరగాయలను సైతం లాకెల్లి మోస్తున్నాయి.గుంపులుగా ఉండే ఆ గోవులు మొబైల్ స్పీడ్ బ్రేకర్లుగా మారుతున్నాయి.చిరు వాప్యారుల దుకాణాలపై దాడులు చేసి భీభత్సం సృష్టిస్తున్నాయి.రోడ్లు ప్రక్కన కూరగాయలు, కంకులు,పండ్లు అమ్ముకునే వారిపై దాడులకు పాల్పడుతున్నాయి.ఆ గోవుల్లో కొన్ని ప్రదాన రహదారుల్లో నడిచి వేళ్తున్న వారిని కొమ్ములతో కుమ్ముతున్నాయి.దీంతో కొందరు ఆస్పత్రుల పాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.జన్నెకిడిసి పెట్టిన గోవులను యజమానులు పొద్దున్నే తమ చెంతకు తీసుకు వెళ్లి పాలు పితుక్కని తిరిగి వాటిని బలాదూర్ అన్నట్లుగా రహదారులపై వదిలివేయడంలో అవి ఇష్టారాజ్యాంగ జనాలను వ్యతలకు గురి చేస్తున్నాయి.వీటిని పర్యవేక్షించాల్సిన పురపాలక సంఘం బంజరు దొడ్డి నిర్వహణ ఖర్చు చూసుకోని పట్టించుకోకుండా వ్యవహరించడం వెనుక ఆంతర్యం కుడా ఉంది.అవి అధికార పాలక నేతల వర్గీయులకే కావడం విశేషం.ప్రధానంగా పురపాలక సంఘం అధికారులు గోవుల మందపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.వాటిని బంజరు దొడ్డి నిర్భంధించాలి.సదరు యజమానులకు నోటీసులు పంపించాలి.అయినా పురపాలక అధికారులకే నోటీసులు పంపే అధికారులే లేకపోవడంతో నిమ్మకు నీరెత్తినట్లు జనం ఆరోపిస్తున్నారు.అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న గోవుల యజమానులకు నోటీసులు ఇచ్చి హెచ్చరించాల్సిన ఆవశ్యకత లేదా అని జనం ప్రశ్నిస్తున్నారు.

# గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలి

**-కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు**

భూపాలపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంట కాలువలకు గండ్లు పడ్డాయని వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించి గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ గ్రామాల్లోని గోర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, చిట్యాల మండలం గోపాలపూర్, మల్హర్‌రావు మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల, వల్లెంకుంట, కుంభంపల్లి, కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, దామెర కుంట, మహదేవపూర్, అన్నారం, బ్రాహ్మణపల్లి, అంబట్‌పల్లి గ్రామాల్లో అధిక నష్టం జరిగి కాల్వలకు గండుపడి పొలాలల్లో ఇసుక మేటలు పెట్టినట్లు పేర్కొన్నారు. నారు, పోలాలు నీటిలో మునిగి పోయినా కానీ, నారు కొట్టుకోని పోయి చాల నష్టం వాటిల్లిందని అన్నారు. మానేరు బ్యాక్ వాటర్‌తో చాలా నష్టం జరిగిందన్నారు. వాగులు పొంగి ప్రవహించడం వలన కూడ నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ముంపు పోలాల పంటకు అనువు చేయించుటకు ప్రభుత్వం సహకరించే విధంగా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోయి అన్ని విధాల సహాయ సహకారాలు అందేటట్లు చూడాలని కలెక్టర్‌ని కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, కాటారం, మహదేవపూర్, పలిమెల, మహ ముత్తారం, మల్హర్‌రావు మండలాల అధ్యక్షులు మందల రాజిరెడ్డి, చింతిరెడ్డి సమ్మిరెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, కాసం రాజిరెడ్డి, బొడ్డు తిరుపతి, మల్‌సాని రాజేశ్వర రావు, తోడే మాధవ రెడ్డి, మేసినేని క్రిష్టారావు, దాసరి సంతోష్, గుంపుల రామయ్య, ఇప్ప మొండయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.




## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

**- ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్**

కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్త॥



నిరుపేదలకు ప్రభుత్వం సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 5 లక్షలు అందిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలకు బదులుగారూ. 3 లక్షలు ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. అలాగే ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి సెప్టెంబరు 10వ తేదీ వరకు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**- టీపీసీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు దిల్షాద్**



కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్త॥

ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన ఉపాధ్యాయుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు దిల్షాద్ పిలుపునిచ్చారు. మంగళవారం అందుకు సంబంధించిన పోస్టర్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా ఉద్యోగులకు సీపీఎస్‌ని అమలు చేస్తామని లేక ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మరోమారు మోసపోవద్దంటే ఖచ్చితంగా సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, ఎల్లస్వామి, రామరాజు, శ్రీనివాస్, పూర్ణ, సాయి కిరణ్, స్వర్ణలత, నవ్య, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఎంపీపీ సమ్మయ్య



కాటారం, ఆగస్టు 8 ప్రభాతవార్త॥

కాటారం మండల తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన నాగరాజును మండల ఎంపీపీ పంతకాని సమ్మయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న అసైన్డ్, పట్టా భూముల సమస్యల పరిష్కారం కొరకు చోరువ చూపాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మండల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ధృవీకరణ పత్రాల జారీలో కూడా సరైన సమయంలో జారీ చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు దొబ్బెట రాజేషన, గద్దం కొమురయ్య, లక్ష్మన్, సదవలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న సర్పంచ్

పర్వతగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త



గోవనపల్లి గ్రామ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణము భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ వంజా మహేష్, ఎంపీటీసీ నూర రమేష్, ఉప సర్పంచ్ నూర అశోక్, వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ కల్లెపు సదానందంచ ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపివో సుశీల్ కుమార్, పిఆర్‌డి ఈ బాబురావు, పిఆర్ఏ ఈ కవిత, కారోబార్ కారింగుల రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, గ్రామ పెద్దలు, ప్రముఖులు అందరూ పాల్గొన్నారు.

## 60మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ గిఫ్ట్‌ల పంపిణీ

**-దాతలకు అభినందన వెల్లువ**



మహదేవపూర్(కాటారం), ఆగస్టు 8, ప్రభాతవార్త

మహదేవపూర్ మండల జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 60మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ గిఫ్ట్‌ను అదజేశారు. స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్-2023 పిలుపు మేరకు చాలామంది దాతలు తమవంతుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ గిఫ్ట్‌గా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. దాతల సహంతో మహదేవపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మహదేవపూర్ ఎస్ఐ చల్ల రాజు, సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ సంజయ్ నికడే చేతుల మీదుగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ చల్ల రాజు మాట్లాడుతూ..విద్యార్థులు మంచి క్రమశిక్షణ, పట్టుదలతో కూడిన విద్య నేర్చుకొని ఉన్నతమైన స్థానాలలో ఉండాలని, సమాజానికి సేవ చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉపన్యసించారు. అలాగే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేసిన గోదావరిఖని ఆర్యవైశ్య వ్యాపారస్థులైన చంద్రగుప్తా, సత్యప్రసాద్, కిషోర్, రాజు, సురేష్‌లను అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్-2023 ఛాలెంజ్ రైజర్ అయినటువంటి సిఆర్‌పిఎఫ్ జవాన్ మనోహర్, ఇతర పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మధు, రాజయ్య, దేవేందర్ రెడ్డి, సక్కరాం, సర్దార్ సింగ్, రాజునాయక్, ప్రవీణ్ రెడ్డి, అనిల్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్**

మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్త॥



ఈ నెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జెండా వద్ద మాట్లాడారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, ఆదివాసీ మేథావులు, ప్రజలు, కవులు, కళాకారులు, మహిళలు, యువకులు , విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపుల విజయ్, పెండరి స్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గృహ లక్ష్మీ అప్లికేషన్ గడువు పెంచాలి

**- బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు**



మహముత్తారం, ఆగస్టు 8 ప్రభాతవార్త॥

గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని బీఎస్పీ మండల అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి గడువు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతన్నకు దగా చేస్తూ నకిలీ గడువు తీరిన

## - పురుగుల మందులు విక్రయిస్తున్న కేటుగాళ్ల అరెస్టు

**ప్రభాతవార్త- హన్మకొండ:**

దేశానికి అన్నంపెట్టే రైతన్నను దగా చేస్తూ నకిలీతో పాటు గడువు తీరిన పురుగు మందులను విక్రయిస్తున్న మూడు ముఠాలోని 11 మంది సభ్యులతో పాటు ప్రభుత్వ నిషేదిత గడ్డి మందు విక్రయిస్తున్న మరో ఇద్దరిని ఫోర్స్ పోలీసులు గీసుగొండ, నర్సంపేట, ఐనవోలు పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుండి పోలీసులు 57 లక్షల విలువైన నకిలీ, గడువు తీరిన పురుగుల మందులు నిషేదిత గడ్డి మందు, నకిలీ పురుగు మందులు తయారీకి అవసరమైన రసయానాలు, ప్రింటింగ్ సామగ్రి, ఖాళీలు బాటిల్స్, రవాణాకు వినియోగించే ఒక కారు, స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 లక్షల రూపాయల విలువైన గడువు తీరిన పురుగు మందులు, 30లక్షల రూపాయల విలువగల నకిలీ పురుగు ముందులు, 3లక్షల 53 వేల రూపాయల విలువగల ప్రభుత్వ నిషేదిత గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు చిక్కినవారిలో హనుమాండ్ల భాస్కర్(ఉప్పరపల్లి, చెన్నారావపేట, వరంగల్ జిల్లా) మాడితరి శేఖర్‌రెడ్డి (ఉప్పల్, హైదరాబాద్), భూక్య మాత్రురాథోడ్ (మహేశ్వరం, నర్సంపేట వరంగల్) శెలగ నారాయణ (కొత్తపేట హైదరాబాద్), ఏదుల విష్ణు వర్దన్‌రెడ్డి(మేడ్చల్), వెలమ స్వఫన్‌కుమార్, లోకేశ్వర్(నిర్మల్) జిల్లాకు చెందిన బుర్ర ఎల్లగౌడ్, బోయినపల్లి శ్రీపతిరావు ఇరువురు నిషేదిత గడ్డి మందు విక్రయిస్తున్నట్లు పోలీసులకు చిక్కారు. రైతులను మోసం చేస్తు నకిలీ, గడువు తీరిన పురుగు మందుల విక్రయాలకు పాల్పడుతున్న కేటుగాళ్లను, పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన టాస్కోఫ్ఫర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు



మధుసూదన్, జితేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, అల్లం రాంబాబు, బాబులాల్, పవన్‌కుమార్, పెండ్యాల దేవేందర్, ఎస్ఐలు నరసింహరావు, వంశీకృష్ణ, శరత్‌కుమార్, లవన్‌కుమార్, నిస్సార్పాషా, ఏఏవో, సల్మాన్పషా, టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుల్ అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్లు, శ్రీనివాస్, ప్రభాకర్, దయాసాగర్, అబ్దుల్లా, రాజేష్, కిరణ్, బిక్షపతి, రాజు, శ్యాంసుందర్, సురేష్, మహబూబ్‌పాషా, కరుణాకర్, శ్రీధర్, సతీష్, రమేష్, నగరేష్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, గౌతం శ్రావణ్కుఉమార్, నాగరాజులను పోలీస్ కమీషనర్ అభినందించారు. ఈ మీడియా ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, నర్సంపేట ఏసీపీ తిరుమల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత జీవితాల్లో వెలుగులు నింపుతాం

## - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

బీఎస్పీ అధికారంలోకి రాగనే రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు యువత, జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హన్మకొండలోని డా.నేరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో మంగళవారం జరిగిన బహుజన విద్యార్థి గర్జనకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని విద్యార్థులు, యువత కోసం పార్టీ ఎన్నికల డిక్లరేషన్ ప్రకటించారు. లక్షలాది మంది పేద విద్యార్థులు, యువతకు జీవితాల్లో మార్పు తేవడానికే పార్టీ డిక్లరేషన్ ప్రకటించినట్లు తెలిపారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల నుండి ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న ప్రతి అడుగు జాగను జరిగి రైతులకు పంచుతామన్నారు. కోకాపేటలో వేలగం వేసిన భూముల్లో దక్కించుకున్న రెండు కంపెనీలు గజం చొప్పుల అప్పుడే ఫ్రీ లాంచ్ ఆఫర్స్ ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా డప్పు కళాకారులతో కలిసి డప్పు కొట్టి దరువు వేశారు. సభలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, రాష్ట్ర ఈసీ మెంబర్ బొట్ల కార్తిక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనగరపు రాజు, హనుమకొండ జిల్లా ఇంచార్జి బొల్లంపల్లి సారయ్య, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, వర్దన్నపేట నియోజవకర్గ నిర్వాహక ఇన్చారాజ్జి మాదారపు రవికుమార్, వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్, జనగామ జిల్లా బసవగల్లు బసవగళ్ల సిదయ్య అన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**ప్రభాతవార్త- హన్మకొండ:**

హనుమకొండలోని పద్మాక్షి టెంపుల్ దగ్గర ఉన్న ఆనందనగర్ (లెప్రసీ కాలనీ) వాసులకు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి పాలకవర్గం మంగళవారం సందర్శించి 60 నిరుపేద కుటుంబాలకు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి విపత్తు నిర్వాహణ సెల్ ద్వారా వంట సామాగ్రి సెట్లు పంపిణి చేశారు. ఈ పంపిణి కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ డా. పి.విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు, గోపాల్, డా.శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డా.సీహెచ్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌకకు ఘన నివాళి అర్పించిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త- హన్మకొండ:**

కాజీపేట జంక్షన్‌లో ప్రజా యుద్దనౌక గద్దర్ చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఛీప్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో తన పాట ద్వారా పల్లెపల్లెన భావజాల వ్యాప్తి చేసిన గద్దర్ మరణం తీవ్ర ద్రిగ్భ్రంతి గురిచేసిందన్నారు. తెలంగాణ కోసం తన ఆటపాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యాన్ని రగిలించిన గద్దర్ ప్రజా యుద్ద నౌకగా ప్రజలో హృదయాల్లో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త**



రాయపర్తి మండల నూతన తహసీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ఎం శ్రీనివాస్‌ను మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకులు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ సూదుల దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ వంగాల నర్సయ్య, నయబ్ తహసీల్దార్ సూర్య నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని తీర్మాలయాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి లక్ష్మారెడ్డి, ముద్రబోయిన శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి పార్థివ దేహానికి తొర్రుర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్య నాయక్ పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బిసి సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహముద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, సీనియర్ నాయకులు జినుగు రత్నాకర్ రెడ్డి, సరికొండ కృష్ణా రెడ్డి, గుగులోతు యాకుబ్ నాయక్, కసరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.






# సియాసత్ ఏడిటర్ జహిరోద్దిన్ మరణం విశాదకరం

**ప్రభాతవార్త- హన్మకొండ:**



అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో ప్రజాయుద్దనౌక గద్దర్ ప్రజా స్వామ్య సాప్నికుడు, భారత్ బచావో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జహిరోద్దిన్, అలిఖాన్, సంస్మరణ సభ జరిగింది. భారత్ బచావో అడ్వజర్ కమిటీ సభ్యులు డా.రాజ్ మహ్మద్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫోరం కన్వీనర్ హన్సిఖ్ సిద్దికి మాట్లాడుతూ సియాసత్ ఏడిటర్ జహిరోద్దిన్ మరణం విశాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫేసర్ కాత్యాయిని విద్మహే మాట్లాడుతూ, గద్దర్ మరణం తెలుగు సమాజానికి తీరని లోటని చెప్పారు. టిపియుఎఫ్ నాయకులు రమాదేవి మాట్లాడుతూ అఖిఖాన్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా.యం. వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అడ్వజరీ కమిటీ సభ్యులు డా.యం శంకర్‌నారాయణ, వరంగల్ జిల్లా చైర్మన్ దొమ్మటి ప్రవీణ్‌కుమార్, వరసం కన్వీనర్ నల్లెల రాజయ్య, కర్రెటి శంకర్‌రావు, సిపిఐ నాయకులు రాజమౌళి, వరుసం బాధ్యులు తంగెల్ల సుదర్శనం, కోడెం కుమారస్వామి, మేట్టు రవీందర్, చైతన్య, మహిళా సమాఖ్య నుండి అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

## - యూపీఎస్సీ



**పర్వతగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుయస్‌పిసి) యూఎస్‌పీసీ నిర్వహించ తలపెట్టిన మహాధర్నా గొడపత్రికను పర్వతగిరి స్థానిక ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల నాణ్యమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యుయస్‌పిసి యూఎస్‌పీసీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 12న జిల్లా కేంద్రాలలో యుయస్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా, ర్యాలీ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరు సంఘాలకతీతంగా కదిలి రావాలన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాక శ్రీనివాస్, మహంకాళి రామస్వామి, నాగేశ్వర్‌రావు, రమేష్, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, చంద్రమౌళి, ఎల్లరాజు, బౌరి తిరుపతి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జలీల్, ప్రసన్నలక్ష్మి, ఇందిరా, నిర్మల, భాస్కర్, పద్మ, ఉషశ్రీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు ప్రమాదబీమా భరోసా

**ప్రభాతవార్త- హన్మకొండ:**



మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున మంజూరైన రూ. 2లక్షల రూపాయల ప్రమాదబీమా చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అందజేశారు. మంగళవారం కాజిపేటలోని బిఆర్ఎస్ పార్టీ క్రీయాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త బాదనపూరి హరిప్రసాద్ కుటుంబానికి రెండు లక్షల విలువ గల చెక్కును అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆదాయం ఫుల్.. కనీస సౌకర్యాలు నిల్

**-జీఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**



**నెక్కొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
అధికారులు సంపద మాత్రమే పట్టించుకుంటారా, ప్రజల ఇబ్బందులు పట్టించుకోరా అని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ మండిపడ్డారు. జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రోజున వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అంగడిని పరిశీలించిన స్థానిక సమస్యలను, మూగజీవాల అమ్మకం, కొనుగోలుదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరి మదూకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగడి ద్వారా 40లక్షల రూపాయలు గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తున్న కనీసం త్రాగునీరు, మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం బాదాకరమని అన్నారు. ఆదాయం పెద్ద మొత్తంలో వచ్చిన సౌకర్యాలు మాత్రం శూన్యమని ఆయన అన్నారు. వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, బురదతో ఎక్కడికి అక్కడ నీళ్లు నిలిచాయని కనీసం వాటిని పూడ్చ ప్రయత్నం కూడా చేయడం లేదని అన్నారు. అంగడిలో ఎక్కడ చూసినా కంప, చెట్లు, చెత్తాచెదారంతో పచ్చి మొక్కలతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం కూడా (అంగడిలను) మార్కెటింగ్ వ్యవస్థ పూర్తిగా పట్టించుకోవడం కోసం ఇలాంటివి ఏమి లేవని ఆయన అన్నారు. తక్షణమే అంగడిలో కనీస సైౌకర్యాలు కల్పించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి అంగడి అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు కోసం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, కొల్లూరి మల్లయ్య, కాలే కొమురయ్య, వడ్డె రవి, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఏబిఎస్ఎఫ్, పిడిఎస్యు, యుఎస్ఎఫ్ఐ సంఘాల డిమాండ్ చేశాయి.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు కొమ్ముక రవి, యుఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఏదైతే ప్రభుత్వ నిబంధనలు పాటించుకుంటూ పాఠశాలలు నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారికి వారి యొక్క పాఠశాల ఫీజు వివరాలు అందజేశారు.అందజేసిన ప్రకారమే పాఠశాలలో ఫీజు తీసుకోవాలి కానీ ఇక్కడ ఆ విధంగా తీసుకోవట్లుదని పలుమార్లు మండల విద్యాశాఖ అధికారికి(ఎంఈవో) మరియు జిల్లా విద్యాశాఖ అధికారికి(డిఈవో) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలిజపరిచిన సంబంధించిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం స్కూల్ ఆవరణంలో గ్రౌండ్ మరియు ఫైర్ సేఫ్టీ ఆటస్థలం మరియు విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు విద్యార్థులకు బోధించే క్వాలీఫై ఉపాధ్యాయులచే పాఠశాలలు నిర్వమించాలి కానీ ఇక్కడ అలాగా నిర్వహించే పరిస్థితి ఉందా ఉంటే ఏ విధంగా భోదిస్తున్నారు అనేది విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించవలసిన బాధ్యత లేదా అన్నారు..లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడు తామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబి ఎస్ఎఫ్, పిడిఎస్యు, యెఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు చింతం సిద్దు, స్వప్న, రజిత, ప్రమోద్, ప్రశాంత్, భూషణ్, రవీందర్, చరణ్, తేజ, వినయ్ కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 24 వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి అన్నారు.గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ప్రజలు అనారోగ్యానికి గురకావద్దని మంగళవారం 24వ వార్డులో దోమల మందును కొట్టించారు.ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్న ప్రజలం దరూ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అనిల్ తేజ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులను బన ఇస్తున్న నెక్కొండ పోలీసులపై చర్యలు తీసుకోవాలి




**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
అక్రమ కేసులను బన ఇస్తున్న నెక్కొండ పోలీసులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య డిమాండ్ చేశారు. సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెక్కొండ కేంద్రంలో సర్వే నెంబర్ 436లో గల 4 ఎకరాల 38 గుంటలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అనుభవిస్తున్న యాదవరెడ్డి పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని అక్రమ కేసులు బనాయిస్తున్న నెక్కొండ పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అన్యాక్రాంతమైన 4 ఎకరాల 38 గుంటల భూమిని వెలికి తీసి ప్రభుత్వం హద్దులను నిర్వహించాల్సిన సోయి లేకుండా పోయిందని ఆపైగా ప్రభుత్వ భూములు రక్షించుకున్న పేదలపై సిపిఎం నాయకులపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నెక్కొండ మండల కార్యదర్శి ఎదునూరి వెంకన్న పట్టణ కార్యదర్శి పల్సర్ ముత్తయ్య వెంకటయ్య యాకుబ్‌లపై ఇంకా 14 మందిపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, మంజూల , సాయిలు, హనుమకొండ శ్రీధర్, భోళ్ల సాంబయ్య పాల్గొన్నారు.

## సిద్దార్థలో హరితహారం

**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలలో మరితహారం కార్యక్రమాన్ని సిద్దార్త విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా మన ఇంటి పరిసర ప్రాంతాల్లో పండ్లు, పూల, మొక్కలను పెంపంకం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, విష్ణు, బొజ్జ స్వప్న, సృజన, రోజా, స్వప్న, కవిత, సునిత రమ, శైలజ, రోజా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ



**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
గృహలక్ష్మి దరఖాస్తుల స్వీక ˘రిస్తున్నట్లు నర్సంపేట మున్సి పాలిటీ చైర్మన్ గుంటి రజినీకిషన్ పేర్కొన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం సంబంధిత దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశాల ప్రకారం ఇప్పటివరకు స్లాబ్ ఇల్లు లేని వారు మహిళ పేరుతో తన యొక్క వ్యక్తిగత వివరాలు ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, సామాజిక వర్గము వివరాలు, ఇంటి నెంబర్ లేదా ఇల్లు కట్టుబడు ప్లాటు సంబంధిత వివరాలు, ఇల్లు లేదని డిక్లరేషన్‌తో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిని వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, దేవోజు తిరుమల, రాజు, లునావత్ కవిత, రాంబాబు, శ్రీదేవి, రాజు, రజిత, కీర్తి రాయిడి, నాగిశెట్టి పద్మ, గడ్డమీది సునీత, మల్లీశ్వరి, మహబూబ్ పాషా మహ్మద్, వేల్పుగొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నెక్కొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త**
నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన నాలుగో వార్డు మెంబర్ పిట్టల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ వార్డ్ మెంబర్ దొమ్మటి అశోక్, చుక్క మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలువాది కొమ్మలు, కాంగ్రెస్ యూత్ నాయకులు కీర్తి రాజశేఖర్, కొత్తపెల్లి రాజకుమార్ చేరినారు. నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రెడ్లవాడ పిఏసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, మండల యూత్ అధ్యక్షులు మేకల వంశీ కృష్ణ, సూరిపల్లి సర్పంచ్ గీత భాస్కర్, మాజీ సర్పంచులు గాదె భద్రయ్య, మారంపల్లి కొమ్మాలు, పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మండల నాయకులు బక్కి కుమారస్వామి, మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మాతంగి రాజు, కాట భాస్కర్ పాల్గొన్నారు.

## గిరిజన మైనార్టీలను వంచన చేసిన కేసీఆర్



**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మబలికి,బడుగు బలహీన వర్గాల ప్రజలందరినీ ఓట్లు దండుకున్నాక వంచన చేసిన ప్రభుత్వంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతుందని,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో మన ఇంటికి మన కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు,నియమకాలు పేరుతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా,సబ్బన్న వర్గాల ప్రజలకు నీటి మూటల హామీలతో దగా చేస్తుందని,ప్రజలంతా మేల్కొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను,బూటకపు హామీలను పసిగట్టి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్, నాంపల్లి వెంకట్, కోయ శ్రీనివాస్, తొగరు దేవేందర్, జీజుల కార్తీక్, కటారి ఉత్తమ్ కుమార్, దేవి సాయి పటేల్, తాళ్లపల్లి శ్రీనివాస్, సోల్తీ సాంబయ్య, బాలు, సందీప్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి దిశగా నడిపిస్తున్న కేసిఆర్

**ప్రజల అవసరాలను తీర్చడానికే సిద్ధం**
**వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం**
**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ప్రజల అవసరాలను తీర్చేందుకు తాను ఎల్లవేళల సిద్ధమని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని నాయక్ పోడ్ వాడలో ప్రజలు మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని మండల పరిషత్ నిధులతో బోర్ మంజూరు చేయించామని తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ మంగళవారం కొబ్బరి కాయ కొట్టి బోర్ పాయింట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ములుగు ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఎంపీపీగా ఎన్నుకున్నారని వారికి ఎప్పుడైనా ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందుండి తీరుస్తానని ఆమె అన్నారు. ఇప్పటి వరకు ములుగు జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో సిసి రోడ్లు వేయించినట్లు ఆమె వివరించారు. ములుగు మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తునా ్ననని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తుందని, ఆ దిశలో నిధులు విడుదల చేస్తూ రాష్ట్రం సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నారని ఆమె అన్నారు. ములుగు జిల్లాలో గత తొమి ్మదేళ్లుగా కేసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని ఆమె తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణి లక్ష్మీ, షాదీ ముబారక్, 24 గంటల ఉచిత విద్యుత్, కేసిఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటున్నారని ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ వివరించారు. విద్యతో పాటు వైద్యానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నిరుపేద ప్రజల కోసం రూ. 3 లక్షలతో గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఎస్సీల రూ. 10 లక్షలు దళిత బంధు, బీసీ కుల వృత్తుల వారికీ రూ. 1 లక్ష ఇస్తున్నారని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ సందర ్భంగా ఆమె వెంట బిఆర్ఎస్ ములుగు పట్టణ మాజీ అధ్యక్షులు మేరుగు సంతోష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కేజిబివిలో మంటలు

**బట్టలు, పెట్టెలు, బ్యాగులు కాలిపోయాయి**
**కేజిబివిని సందర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్**



**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా బాలికల హాస్టల్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి, ఈ మంటల్లో విద్యార్థినీల బట్టలు, పెట్టెలు, బ్యాగులు కాలిపోయాయి. అర్ధరాత్రి 12 గంటల సమయంలో జరిగిన ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. విద్యార్థులు కండ్ల కలక వ్యాధి రావడంతో చాలామంది ఇండ్లకు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్‌లు స్థానిక సర్పంచ్ శనిగరపు రమేష్‌తో కెజిబివి వెళ్లి పరిశీలించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక విద్యాలయంలో ఇలాంటి సంఘటన జరుగడం దురదృష్టకరమని, విద్యార్థినీలు, వారు తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గద్దర్‌కు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్



**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాటాల సమితి, మహాజన సోషలిస్టు పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యుద్ధనౌక గద్దర్‌కు ములుగు జిల్లా ఎమా ్మర్పీఎస్ అనుబంధ సంఘాల నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్ వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన సోషలిస్టు సాంస్కృతిక సమాఖ్య కళాకారులు, దళిత సంఘాల నాయకులు, డప్పు చప్పుడ కళాకారులతో పెద్ద ఎత్తున హాజరై సంస్మరణ పాటలతో గద్దరన్నకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఫెడరేషన్ ములుగు జిల్లా సమన్వయ కర్త నెమలి నర్సయ్య మాదిగ, ఎంఎస్పి వరంగల్ జిల్లా నాయకులు కల్లెపల్లి రమేష్ మాదిగ, యాసబోయిన సాంబయ్య యాదవ్, జర ్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు చుంచు రవి మాదిగ, నాయకులు చందర్ రాజు, కనకం దేవదాసు, జన్ను సుధాకర్ మాదిగ, అలువాల రాజ్ కుమార్ మాదిగ, రాజ్ కుమార్ మాదిగ, మరాఠీ రవీందర్ మాదిగ, పోలెపాక యాకయ్య మాదిగ, రేలా విజయ్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు చేయూతనిచ్చిన సత్యసాయి సేవా సంస్థ



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు సర్వం కోల్పోయిన ఏటూర్‌నాగరం పునరావాస కేంద్రాలో ఉన్నటుంటి కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాల వరద బాధితులకు జేఎస్ఆర్ భూపాలపల్లి జిల్లా సత్యసాయి సేవా సంస్థ చేయూతనివ్వాలనే దృక్పథంతో మంగళవారం బాధితులకు 300 చీరలు, 300 లుంగీలు, 300 టవళ్ల, 300 రగ్గులు,130 బకెట్లు, 130 మగ్గులు, చిన్న పిల్లలకు 63 జతల డ్రెష్‌లు, 63 షర్ట్‌లు, షార్ట్స్ 63, నైటీలు 18, పాయింట్లు 63, పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు సీహెచ్. మల్లారెడ్డి, ఉమా మహేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జయపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పాపయ్య, నారాయణరెడ్డి, సంధీప్ సింగ్, ఏటూర్‌నాగారం సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో జెండా పండుగ నిర్వహించాలి

**ఫోస్టాఫీస్‌లలో జాతీయ జెండాల విక్రయాలు**
**పోస్టల్ ఇన్స్‌ఫెక్టర్ రాంమ్మూర్తి**



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రతి ఇంట్లో జాతీయ జెండా పండుగ నిర్వహించాలని పోస్టాఫీసులలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు ములుగు పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ సీహెచ్. రాంమ్మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హార్ గర్ తిరంగా 2.0 క్యాంపియన్ పురస్కరించుకొని ములుగు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని తపాల కార్యాలయాలలో జాయతీ జెండాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. జెండా ధర కేవలం రూ.25లు మాత్రమేనని అని , ఆన్ లైన్‌లో కూడా మా సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.

# ములుగు వార్త

## తహసీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**వెంకటాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల నూతన తహసీల్దార్‌గా విధుల్లో చేరిన కాజా మోహిద్దీన్ ను వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్‌లు స్థానిక ప్రజా ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు ఎర్రబెల్లి గోపాల్ రావు, మాడ్గుల రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఎంపీటీసీ కుందారపు మధూకర్, పాలంపేట మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, వెంకటాపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ కొప్పుల అనిల్, ములుగు జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లిమియా, ఎల్లారెడ్డి పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు రవి, జవహర్ నగర్ ఉప సర్పంచ్ శంకర్, నారాయణ పూర్ మాజీ సర్పంచ్ సామర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు పోస్ట్ కార్డులు పంపిన ఏఎన్ఎంలు



**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంలో సిఎం కు సెకండ్ ఏఎన్ఎంలు పలు సమస్యలతో కూడిన పోస్ట్ కార్డులను పోస్టు బాక్సులో వేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన, సుజాత, శకుంతల, సంపూర్ణ, సరోజిని, నర్సమ్మ, లక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన జ్వాలాయూత్ ట్రస్ట్



**మంగపేట ఆగస్టు 8, ప్రభాతవార్త** ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్‌కి ఇటీవల నూతనంగా ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన జి.రవికుమార్ నియామకం కావడంతో మంగళవారం జ్వాలా యూత్ ట్రస్ట్ మండల అధ్యక్షులు కోడెల నరేష్ ఆధ్వర్యంలో ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో, పూలబొకే అందించి సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండపెల్లి రవి, ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్, కస్ప ముకుంధం, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, గౌరవ సలహాదారులు చాద మల్లయ్య, సయ్యద్‌బాబా, గగ్గూరి మహేష్, సంజయ్ వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీకి కసరత్తు ప్రారంభించాలి

**మహబూబాబాద్, ఆగస్టు08, ప్రభాతవార్త**

రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రక్రియను సిద్ధంచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఒసిలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగంగా చేపడుతున్న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం తీరుతెన్నులు కలెక్టర్ పశుసంవర్ధకశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 12109గొర్రెల యూనిట్స్‌కు సంబందించి 1261లబ్ధిదారులకు యూనిట్స్ ఎంపిక చేసి 794మందికి గ్రౌండింగ్ చేసినట్లు పశుసంవర్ధకశాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాదించుకునేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించాలన్నారు. యూనిట్ సేకరణకు అధికమొత్తంలో బృందాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు 24యూనిట్స్ కొనుగోలు చేయగలిగితే నెలకు 500నుండి 600వరకు చేయడం ద్వారా ఫలితాలు చేరువ కాగలుగుతామన్నారు. ముందుగా ప్రాధాన్యతనిచ్చే గ్రామాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. నియోజకవర్గస్థాయిలో కేటాయింపులు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తపాలా శాఖ ఆధ్వర్యంలో
# జాతీయ జెండాల విక్రయం

**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు నర్సంపేట తపాలా శాఖ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపారు.మంగళవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవములో భాగంగా అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు ఎస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.రూ.25 విలువ కలిగిన 20 నుంచి 30 అంగులాలు కలిగిన జాతీయ జెండాను నర్సంపేట పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఎవరైతే పోస్టాఫీసుకి రాలేని వారు,దూర ప్రాంతాలలో ఉన్నవారి కోసం,ఆగస్టు 12వ తేదీ వరకు కూడా ఆన్లైన్లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఈ పోస్టాఫీస్.గౌట్.ఇన్ వెబ్ సైటు ద్వారా కూడా ఆన్లైన్లో అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు.ఆన్లైన్లో కొనుగోలు చేసిన వినియోగదారులకు తపాళా శాఖ పోస్టుమాన్ సిబ్బంది ద్వారా తమ ఇంటి వద్దకే జాతీయ జెండా అందిస్తామని తెలియజేశారు.ఈ సదవకాశాన్ని నర్సంపేట పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఏదైనా ప్రైవేట్ ప్రభుత్వ సంస్థలు లేదా విద్యాలయాల్లో లేదా ప్రైవేట్ ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న వారు సంబంధిత తపాలా శాఖ కార్యాలయాల్లో సంప్రదించి వారికి కావలసిన మొత్తంలో జాతీయ జెండాలు బుక్ చేసుకోవాలని తెలిపారు.మంగళవారం నర్సంపేట తపాలా కార్యాలయంలో జాతీయ జెండా ప్రదర్శన కార్యక్రమంలో దార్ల రాజేందర్ పోస్టు మాస్టర్, రాజన్ పోస్టల్ అసిస్టెంటు, అశోక్, వీరభద్రయ్య మెయిల్ ఓవర్సిర్స్, శ్రీకాంత్, రవి, ప్రానేశ్, రత్నాకర్ మరియు పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలి..

## కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు

**భూపాలపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంట కాలువలకు గండ్లు పడ్డాయని వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించి గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ..జిల్లాలోని వివిధ గ్రామాల్లోని గోర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, చిట్యాల మండలం గోపాలపూర్, మల్హర్‌రావు మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల, వల్లెంకుంట, కుంభంపల్లి, కాటారం మండంలలోని గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, మహదేవపూర్, అన్నారం, బ్రాహ్మణపల్లి, అంబట్‌పల్లి గ్రామాల్లో అధిక నష్టం జరిగి కాల్వలకు గండుపడి పొలాలల్లో ఇసుక మేటలు పెట్టినట్లు పేర్కొన్నారు. నారు, పోలాలు నీటిలో మునిగి పోయినా కానీ, నారు కొట్టుకోని పోయి చాల నష్టం వాటిల్లిందని అన్నారు. మానేరు బ్యాక్ వాటర్‌తో చాలా నష్టం జరిగిందన్నారు. వాగులు పొంగి ప్రవహించడం వలన కూడ నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ముంపు పోలాల పంటకు అనువు చేయించుటకు ప్రభుత్వం సహకరించే విధంగా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోయి అన్ని విధాల సహాయ సహకరాలు అందేటట్లు చూడాలని కలెక్టర్‌ని కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, కాటారం, మహదేవపూర్, పలిమెల, మహముత్తారం, మల్హర్‌రావు మండలాల అధ్యక్షులు మందల రాజిరెడ్డి, చింతిరెడ్డి సమ్మిరెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, కాసం రాజిరెడ్డి, బొడ్డు తిరుపతి, మల్‌సాని రాజేశ్వర రావు, తోడే మాధవ రెడ్డి, మేసినేని క్రిష్ణారావు, దాసరి సంతోష్, గుంపుల రామయ్య, ఇప్ప మొండయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైతాంగానికి
# యాంత్రీకరణ హారం

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గానికి పైలెట్ ప్రాజెక్టుగా 50 శాతం సబ్సిడీతో మరో 75 కోట్ల రూపాయలతో ప్రత్యేకమైన ఫామ్ మేకనైంజ్ (వ్యవసాయ యాంత్రీకరణ) ప్రాజెక్టు మంజూరి అయినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ప్రాజెక్టు అన్నారు.50 శాతం రాయితీలో రైతులకు అందుబాటులో ఉంటుందని,వచ్చే వారం పది రోజుల్లో ప్రారంభం కానుందన్నారు.51 వేల రైతు కుటుంబాలకు అవకాశం ఉంటుందన్నారు.మరో మూడు రోజుల్లో రైతుల అవగాహన కోసం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ నందు వ్యవసాయ యాంత్రీకరణ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని అన్నారు.18 వేల పివిసి పైపుల యూనిట్,హెచ్‌డిపిఈ పైపులు,రోటోవేటర్లు,3 వేల కరెంట్ మోటార్లు,30వేల టార్పలీన్ కవర్లు,మినీ ట్రాకర్లు,అగ్రికల్చర్ ట్రాన్స్ పోర్ట్ వెహికిల్స్,కలుపు తీసే యంత్రాలు, 4 వేల తైవాన్ పైపులు, మల్టీ క్రషర్స్, స్ప్రేయర్స్,హార్వెస్టింగ్ మిషన్లు, టిల్లర్స్, మోడ్రన్ హ్యాండ్ టూల్స్,రైతులకు ఉపయోగపడే వివిధ పరికరాల యూనిట్లు ఈ ప్రాజెక్టులో సబ్సిడిపై అందించనున్నారు.నర్సంపేట నియోజకవర్గంలో రెండు పంటల సంస్కృతి ప్రారంభమైంది.సాగునీటి ప్రాజెక్టుల ద్వారా పంట దిగుబడితో పాటు గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పెరిగాయనీ అన్నారు.గతంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున అమెరికా పర్యటన సందర్భంగా అక్కడ కాటన్ క్రాప్ గ్రోత్ అండ్ ప్రోసీజర్ పై రీసెర్చ్ కొరకు వెళ్ళడం,అదే స్థాయిలో అధిక దిగుబడినిచ్చే పద్ధతులు ఇక్కడ కూడా పాటించాలని ఆలోచించామన్నారు.ఇప్పుడు ఈ యాంత్రికరణ మనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.భూమి రకాన్ని బట్టి సాయిల్ టెస్టింగ్ ద్వారా ఏ పంటకైతే అనువుగా ఉంటుందో అదేవిధంగా పంటలు పండించే దిశగా సాగును ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఈ యాంత్రికరణ ప్రగతి కొరకు సహకరిస్తూ పైలెట్ ప్రాజెక్టును మంజూరు చేసిన ముఖ్యమంత్రివర్యులు సంబంధిత శాఖల మంత్రులకు, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి, సంబంధిత అధికారులకు ఈ ప్రాంత రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేస్తున్నాని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రవీందర్‌రెడ్డి, గుంటి కిషన్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, గోనె యువరాజు, గంప రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పునాది అక్షరాస్యత సంఖ్యాభావన అమలుపరుచాలి



**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు08, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ మండలస్థాయి సమావేశం నిర్వహించగా మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు సాదించుటలో ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలన్నారు. ఉపాద్యాయులు శిక్షణలో తెలుసుకున్న మెలుకువలు పాఠశాలలకు వెళ్లిన తర్వాత తరగతి గదిలో ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎసిజిఈ శ్రీరాములు, డియంవో అజాద్ చంద్రశేఖర్, పరిశీలకులు సదయ్య, ఎంఎన్వో వెంకటేశ్వర్లు, ప్రధానోపాద్యాయులు మురళి, ఆర్‌పిలు రవి, మురళి, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలి

## ఇబ్బంది పడుతున్న మారుమూల గ్రామాల ప్రజలు
## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల గడువు పొడిగించాలని జిల్లా కలెక్టర్‌ని ప్రజలు కోరుతున్నారని, కులము, ఆదాయము, నివాసము, గృహలక్ష్మి దరఖాస్తులు అప్లై చేసుకోలేక ప్రజలు మీ సేవ అన్లైన్ సెంటర్‌లో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ డిమాండ్ చేశారు. సర్టిఫికెట్లు లేక చాలా మంది గృహలక్ష్మీ పథకం ఎలా అప్లై చేయాలో ఏమేమి సర్టిఫికెట్స్ పెట్టాలో కూడా తెలియడం లేదని, జిల్లా కలెక్టర్ గడువు పొడిగించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి దూరంగా ఉన్న అక్కినపల్లి మల్లారం, రాజుపేట, కత్తిగూడెం, దోమెడ, నిమ్మగూడెం, తిమ్మాపురం, రామచంద్రుని పేట, వాగుడుగూడెం, నరసింహసాగర్, బాలన్నగూడెం, కొత్తూరు మొట్లగూడెం లాంటి దూర ప్రాంతాల ప్రజలు మండల కేంద్రానికి వచ్చి ఒక రోజులోనే మీ సేవలో పని పూర్తి చేసుకొని గృహలక్ష్మికి దరఖాస్తు ఇచ్చే సమయం సరిపోవడం లేదని, అందులోనూ అందరూ దళిత, గిరిజన ప్రజలు దానికి తోడు నిరక్షరాశులు కావడం వలన ఈ మొత్తం పని పూర్తి అయ్యే సరికి కనీసం ఒక వారం రోజుల టైం అయిన పడుతుందని,నిరు పేద ప్రజలు కోరుతున్నారని అన్నారు. జిల్లాలలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు పెట్టుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికి గృహలక్ష్మి పథకము అందించే విధంగా జిల్లా అధికారులు చొరవ చూపాలని కోడెల నరేష్ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# విద్యా వ్యవస్థపై సర్కార్ నిర్లక్ష్య ధోరణి

**గోవిందరావుపేటప్రభాతవార్త**

విద్యా వ్యవస్థ పై సర్కారు నిర్ల్యక్ష్య ధోరణి అవలంబిస్తుందని బివిఎఫ్ మండల కన్వీనర్ గడ్డం ప్రవీణ్ కుమార్ హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న బహుజన విద్యార్ధి గర్జన సభకు విద్యార్దులు బయలుదేరి వెళ్లారు. వెలుతున్న విద్యార్దులను ఉద్దేశించి ప్రవీణ్ మాట్లాడుతూ.. బహుజనులు పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యావ్యవస్థ పూర్తిగా విఫలమయ్యిందని, ఉద్యమకాలంలో కేసిఆర్ ఇచ్చిన కేజీ టూ పీజీ హామి నినాదం పత్తాకు లేదు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగానికి వార్షిక బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు కమిషన్ సిఫార్సు చేసింది. కానీ తెలంగాణ స్వరాష్ట్రంలో విద్యావ్యవస్థ పై సర్కార్ తన నిర్లక్ష్య ధోరణిని చాటుకుందని, ఇక మృత్యు నిలయాలుగా వసతి గృహాలు, సమస్యల నిలయాలుగా సర్కారి బడులు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి, ఇకనైనా తెలంగాణ విధ్యార్దులు , ప్రజలు ఆలోచించి ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వ బంది అయిన విద్యావ్యవస్థను పరిక్షించి పేద, మధ్యతరగతి బిడ్డలైన బహుజనులకు నాణ్యమైన చదువు అందించడమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ, రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో అలుపెరుగకుండా పోరాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్, అసెంబ్లీ నాయకులు, మరియు మండల నాయకులు, మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరదల వల్ల జరిగిన నష్టంపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి

నగర మేయర్ గుండు సుధారాణి,

వరద సహాయంగా 250 కోట్లు మంజూరు చేయడంపై మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మేయర్

**18 నుండి పోచమ్మ భోనాలకు ఏర్పాట్లు చేయండి**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ మహానగరంలో ఇటీవల వరదల వల్ల జరిగిన నష్టంపై ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వరదల వల్ల జరిగిన నష్టం, అభివృద్ధి పనులు పురోగతిపై నియోజకవర్గాల వారిగా ఇంజనీరింగ్ అధిఆకరులతో కూలంకషంగా సమీక్షించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగరంలో వరద వల్ల జరిగిన నష్టంపై మంత్రి కేటిఆర్ గత శనివారం హైదరాబాద్‌లో సమీక్షించి ప్రజలకు ఉపశమనం కొరకు తక్షణ సహాయంగా రూ.250 కోట్లు మంజూరు చేయడంపై మేయర్ మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల భారీ



వర్షాల వల్ల జీడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట పరకాల నియోజకవర్గాల్లో వాటిల్లిన నష్ట వివరాలను సంబంధిత శాసనసభ్యుల సహకారంతో సేకరించి నివేదిక సిద్ధం చేయాలని మేయర్ అన్నారు. అలాగే ఈ నెల 18 నుండి జరిగే పోచమ్మ బోనాలకు గ్రేటర్ వరంగల్‌లోని 66 డివిజన్లలోని దేవాలయాల్లో లైటింగ్, పారిశుద్ధ్య, నిర్వాహణ, మంచినీటి సౌకర్యం వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్ఈ కృష్ణరావు, ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, సారంగం, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కుసుమ సతీష్ బాబు నాయకత్వం బలపరుస్తాం

ఏకగ్రీవంగా ప్రకటించిన త్రినగరి పద్మశాలి మ్యారేజ్ సంఘాలు

ఉమ్మడి జిల్లాల సంఘాలు ఏకతాటిపైకి రావాలని విజ్ఞప్తి

పార్టీలకు అతీతంగా ఉత్సాహ వంతులను గెలిపించుకుందాం

వరంగల్ తూర్పునుండి బిజెపి అభ్యర్థిగా నిలబెట్టుకుందాం



వరంగల్ ఆగష్టు 08 ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ నుండి భారతీయ జనతా పార్టీ మూడు దశబ్దాల నాయకుడు వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టేడ్ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబుకు ఉమ్మడి వరంగల్ ట్రై సిటీ పద్మశాలి మ్యురేజ్ బ్యూరో సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. నగరంలో మంగళవారం ఏరాట్రు చేసిన పద్మశాలి మ్యారేజ్ బ్యూరో సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పటు చేసి రానున్న స్థానిక ఎన్ని కల్లో వరంగల్ తూర్పు నుండి బిజెపి టికెట్ వచ్చేలా పోరాటం చేసి గెటిపించుకునే భాధ్యత పద్మశాలీలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కుసుమ సతీష్ బాబు నాయకత్వాన్ని బలపరిచి పార్టీ టికెట్ వచ్చి గెలిచే వరకు సంయుక్తంగా వెన్నంటే ఉండాలని తీర్మానించారు. అనంగరం కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ వరంగల్ తూర్పులోనే 80 వేలకు పై చిలుకు పద్మశాలీలు ఉన్నారని రాష్ట్ర స్థాయిలో సంయుక్తంగా కృషి చేస్తే వరంగల్ తూర్పుతో పాటు రాష్ట్ర స్థయిలో 10 ఎమ్మెల్యే టికెట్స్ ఇప్పించుకుని గెలిపించు కోవచ్చని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మ్యారేజ్ బ్యూరో సంఘాల సభ్యులు ఏకగ్రీవరంగా మద్దతు తెలపడం సంతోషంగా ఉందని వారి ఋణం తీర్చుకునే అవకాశం కలిసి వస్తే తుచ తప్సకుండ కృషి చేస్తానని హామీయిచ్చారు. ఈ సందర్భంగా సమావేశంకు పార్టీలకు అతీతంగా వచ్చిన ప్రతి ఒక్క పద్మశాలి సోదర సీదరీ మణులకు నాయకులకు మేధావులకు, అభిమానులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# వరద బాధితులకు

## డా.వన్నాల వెంకట్ రమణ చేయూత

లోతట్టు ప్రాంత వాసులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

వరంగల్ ఆగష్టు 08 ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ పరిధిలోనీ 28వ డివిజన్ రామన్న పేట, సంతోషి మాతా కాలనీ, ఎంటీఆర్ నగరన లో గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన కుటుంబాలకు 28వ డివిజన్ అధ్యక్షులు కొత్తపెల్లి రాజేష్ అధ్యక్షతన వాక్ ఫౌండేషన్ ఆ్వర్యంలో దాదాపు 150 కుటుంబాలకు మంగళవారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ బిజెపి నాయకులు డా.వన్నాల వెంకట్ రమణ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ నగరం జలమయంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు వేసే కాడనే ఉన్నారని హేద్దేవా చేశారు. తూర్పు ఎమ్మెల్యే కు ముఖం చెల్లక నగరంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నాడని కాలనీలు ప్రయటించే



మొహం లేదని ప్రజలు తిరగ జడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, బిజెపి సీనియర్ నాయకులు చిలువేరు రాజేందర్ గారు, 23వ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కందగట్ల మల్లికార్జున్ 12వ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మామిడాల చంద్రమౌళి, బిజెవైఎమ్ అసెంబ్లీ కన్వీనర్ గోవింద్ సింగ్, వంగ సంపత, గుండా ప్రభాకర్ గుప్తా, రాయరాపు రమేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో బీజేపి జెండా ఎగరడం కాయం

దెబ్బతిన్న రోడ్లను సరిచేసేదెపుడు

బీజేపి నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



నడికూడ,ప్రభాతవార్త:

పరకాలలో బీజేపి ఎండా ఎగరడం కాయమని బీజేపి నాయకులు పరకాల ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నడికూడ మండలంలోని నార్లాపూర్ వెంకటేశ్వర్లపల్లి గ్రామాల మద్య ఉన్న రోడ్డు ద్వంసమయి ఇరు గ్రామాల మద్య రాకపోకలు బంధు అయినవి. బీజేపి రాష్ట్ర నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి బారీ వర్షాలకు రోడ్లు ద్వంసమయి ఇబ్బందులు పడుతున్న ప్రదేశాలకు సందర్శించారు. బారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను సరిచేసేదెపుడుని అన్నారు. నార్లాపూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల మద్య రాకపోకలు బంధు కావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటి వరకు ట తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయలేదని పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బ్రిడ్జిని పరిశీలించారని ఇప్పటివరకు ఇరు గ్రామాల మద్య రాకపోకలకు తాత్కాలిక ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామ ప్రజలు అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సి ఉంటుంది. భారీ వర్షాలకు రోడ్డు ద్వంసం చాలా రోజులు అవుతున్నా ఇప్పటికీ రోడ్డును సరి చేసింది లేదని అన్నారు. నియోజక వర్గంలోని మండలంలో ఎమ్మెల్యే కాంట్రాక్టుల కోసం నిదులు మంజూరు చేయించుకుంటారని ఆయన ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి రోడ్లను పరిశీలించి ఒక్క రోజులోనే పనులు చేపిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో పరకాల డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ఓటుకు 10 వేలు ఇచ్చినా ఓటమి కాయమన్నారు. పరకాల గడ్డ బీజేపి అడ్డా అని పరకాలలో బీజేపి జెండా ఎగరడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి, బీజేపి నాయకులు పరకాల కౌన్సిలర్ జయంత్‌లాల్, నాయకులు మంద టునిట్, సురేష్, జగన్, అనిల్, మల్లికార్జున్, నవీన్, సుధీర్, మహేందర్, అనిల్, సమ్మిరెడ్డి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# అన్ని వర్గాలను ఆదుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

చేనేత కార్మికులకు చేయూత చేనేత మిత్ర పథకం

మగ్గం కార్మికుడికి నెలకు వేలు ఆర్థిక సహాయం

మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నరేందర్





ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

చేనేత కార్మికులకు గుండెల్లో పెట్టుకుని చూసుకునే గొప్ప నాయకులు సీఎం కేసిఆర్ మంత్రి కేటిఆర్, అని నగర మేయర్, ఎమ్మెల్యే అన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా ప్రతి మగ్గం కార్మికుడికి నెలకు 3వేలు ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించినందుకు గాను కొత్వాడ జంక్షన్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి చేనేత కార్మికులతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండుసుధారాణి సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత పట్ల మరో మారు గొప్ప మనసును చాటుకొని నేతన్నలకు బాసటగా నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను రద్దు చేసి నేతన్నల జీవితాలకు ఆగం చేయడానికి చూశారని సీఎం కేసిఆర్, కేటీఆర్ తెలంగాణ సర్కారు నేతన్నలను కడుపులో పెట్టుకొని చూసుకోవాలనే గొప్ప సంకల్పంతో ఇప్పటికే నేతన్నలకు భీమాను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల వయసు వరకు ఇన్సూరెన్స్ వర్తింపజేయడం 12వేలు ఉన్నటువంటి దానిని 25వేలు చేయడం, అంతేకాకుండా 3016 రూపాయలు పెన్షన్ కూడా అందించబోతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, మాజీ కార్పొరేట్లు యెలుగం శ్రీనివాస్, యెలుగం లీలావతి, సత్యనారాయణ, కొత్వాడ చేనేత సొసైటీల అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, గోరంట్ల రాజు, రవిరాజ్, బేతి అవోక్, వడ్నాల నరేందర్, డివిజన్ అధ్యఓఉలు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు, చేనేత సంఘాల అధ్యక్షులు చేనేత పెద్దలు, చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మేయర్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటి కమీషనర్

కాశిబుగ్గ డిప్యూటీ కమీషనర్‌గా కృష్ణారెడ్డి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటి కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డి మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, అలాగే శివనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. వారు డిసి కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో డిప్యూటి కమీషనర్‌గా పనిచేసిన శ్రీనివాసరెడ్డి, సదాశివపేట మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న కృష్ణారెడ్డి కాశీబుగ్గ డిప్యూటి కమీషనర్‌గా నియామకం అయ్యారు.

జనగామ వార్త



## సీపీఎస్ ను రద్దు చేయాలి

ప్రభాతవార్త, ఆగష్టు 08, బచ్చన్నపేట:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా యుపీఎస్ జిల్లా కమీటీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదిన జిల్లా స్థాయిలో ధర్నా, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు పి చంద్రశేఖర్‌రావు, బి లక్ష్మయ్య ఆధ్వర్యంలో 12వ తేదిన నిర్వహించే జిల్లా స్థాయి ధర్నా, ర్యాలీ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ నాయకులు, నోడల్ అధికారులు డీవీఎల్ఎన్ మూర్తి, కాంప్లేక్స్ హెచ్ఎం ముత్తయ్య, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాడిశేట్టి కృష్ణమూర్తి, జి కనకయ్య, తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డుగా మారుతున్న వాగు

ప్రభాతవార్త, ఆగష్టు 08, బచ్చన్నపేట:



అధికారుల పర్యావేక్షణా లేక నీరు నిలువ ఉండే వాగు డంపింగ్ యార్డుగా మారుతుంది. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఇంటింటికి సేకరిస్తూన్న చెత్తను డంపింగ్ యార్డులో వేయకుండా నారాయాణపూరం రోడ్డులో ఉన్న వాగు వద్ద వేయడంతో వాగు డంపింగ్ యార్డుగా మారుతుందని, రోడ్డుపై దుర్వాసన వేదజల్లుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నరు. అలాగే పక్కనే ఉన్న పంటపోలాల్లోకి చెత్త కొట్టుకుపోవడంతో రైతుల పోలాలు కరాబైతున్నాయని రైతులు అవేదన చెందుతున్నారు. కావున సంబందిత అధికారులు వెంటనే స్పందించి వాగు వద్ద చెత్తను వేయకుండా చూడాలని స్థానిక వాసులు కోరుతున్నారు.

## జహీర్ అలీఖాన్ మృతిపట్ల సంతాపం

ప్రభాతవార్త, ఆగష్టు 08, జనగామ ప్రతినిధి:

పౌరహక్కుల పరిరక్షణోద్యమ నాయకులు, మలిదశ తెలంగాణా ఉద్యమకారులు, గొప్ప ప్రజాస్వామికవాది, సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీఖాన్ అకస్మీకమృతి పట్ల జనగామ జిల్లా ఐజేయూ నాయకుల అధ్వర్యంలో మంగళవారం ప్రగాడా సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, సురిగేల భిక్షపతి, వెంకటస్వామి, కేమిడి ఉపేందర్, ఎజాజ్, జంపాల శ్రీనివాస్, జమాల్ షరీఫ్, భాస్కర్, జైపాల్‌రెడ్డి, మణీ, రవీందర్ తదితరులు ఉన్నారు.



## నిత్యాన్నధాన సత్రం ప్రారంభించాలి

ప్రభాతవార్త, ఆగష్టు 07, పాలకుర్తి:



పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామీ ఆలయం పాలకుర్తిలో భక్తులకు నిత్యాన్నధాన సత్రం ప్రారంభించాలని అఖీలభారత హిందూ భక్త పరిరక్షణ మండలి అధ్యక్షులు దుంపల సంపత్ అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దేవదాయశాఖ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పేరుగాంచిన శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామీ ఆలయంలో భక్తులసంఖ్య రోజురోజుకు పేరిగిపోతున్నందున పాలకుర్తిలో తప్పనిసరిగా నిత్యాన్నధాన సత్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో అఖీలభారత హిందూ భక్త పరిరక్షణ మండలి ప్రధానకార్యదర్శి కామారపు సునీల్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్య గెలుపు కోసం పాదయాత్ర

పభాతవార్త, ఆగష్టు 08,లింగాలఘునపూర్;



రాబోవు ఎన్నికల్లో స్టేషన్‌ఘణపూర్ ఎమ్మేల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధిక మేజారిటితో విజయం సాధించాలని మంగళవారం దళితనాయకుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం నుంచి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈపాదయాత్రకు మద్దతుగా యాదాద్రి ఆలయం వద్ద జిల్లా ఎంపీపీల ఫోరం కమిటీ అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ, నాయకులు ఉపేందర్‌రెడ్డి, బుడిది రాజు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో స్టషన్‌ఘణపూర్ నియోజకవర్గంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## డెడ్‌బాడీ ఫ్రీజర్లు అందజేత

ప్రభాతవార్త, ఆగష్టు 08, పాలకుర్తి:




పేదలకు అండగా లయన్స్ క్లబ్ సేవలు ఉంటాయని క్లబ్ గవర్నర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి, మహిళక్లబ్ సేవా భారతి ఆధ్వర్యంలో మంగళవారం పాలకుర్తి మండలానికి 4 డేడ్‌బాడీ ఫ్రీజర్లను అందించారు. ఈకార్యక్రమాన్ని ఇటివలే నూతనంగా ప్రమాణా స్వీకారం చేసిన గవర్నర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా దాతల సహాకారంతో మహిళక్లబ్ సేవా భారతి వారు అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని దర్దేపల్లి, విస్నూర్, గ్రామాలను దత్తత తీసుకొని ఆగ్రామాలను దాతల సహాకారంతో మరింత అభివృద్ధి చేయాడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వి సోమేశ్వర్‌రావు, సభ్యులు రాఘవ రావు, బుచ్చిరెడ్డి, వేణుగోపాల్, సారంగపాణి, వేంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచడానికే తొలిమెట్టు

ప్రభాతవార్త, ఆగష్టు 08, స్టేషన్‌ఘనపూర్:

విద్యార్థులలో విద్యాప్రమాణాలను పెంచడంకోసమే తొలిమేట్టు కార్యక్రమమని జిల్లా విద్యాశాఖఅధికారి రాము తెలిపారు. స్టేషన్ ఘనపూర్‌లోని విద్యావనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ మండలస్థాయి శిక్షణాశిభిరాన్ని మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో శిక్షణా తరగతులపై పలుసూచనలు చేస్తూ, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తరగుతలవారిగా నెర్పించాలని పెర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్ ఉపేందర్ రావు, ఏఎంవో శ్రీనివాస్. జిల్లా అబ్జర్వర్ రఘు తదితరులు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేద్దాం

ప్రభాతవార్త, ఆగష్టు 08, స్టేషన్‌ఘనపూర్:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేద్దామని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఇందిరా పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్టేషన్‌ఘనపూర్‌లో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో సినియర్ నాయకులు జైహింద్ రాజు, ప్రభాకర్ రెడ్డిలను మర్యాదాపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అందరు కలసిపని చేస్తూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లింగాల సుభాష్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, లింగాజీ, మంచాల ఎల్లయ్య, శిరీష్ రెడ్డి, చింత ఎల్లయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నైపుణ్యం

ప్రభాతవార్త, ఆగష్టు 08, జనగామ:



తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లా యశ్వంతపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఈయర్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యం పెంపోందించుకొవడం కొరకు రెండు రోజులపాటు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని కళాశాల డైరెక్టర్ ఫాధర్ డి జయపాల్ రెడ్డి తెలిపారు. ఈమేరకు కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు చదువుముగించుకుని ఉద్యోగంలో చేరుటకు సన్నద్ధులుగా తయారు చేయుటకు ఈక్యాంపాస్ సేలక్షన్స్ నిర్వంహిండం జరుగుతుందని అవగాహానలు చేశారు. ఈఅవకాశం విద్యార్థులు సద్వీనియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఫాధర్ డి జయపాల్ రెడ్డి సూచించారు. ప్రిన్సిపల్ ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, ట్రైనర్స్ రాజేష్, బి భాస్కర్ ఉన్నారు.

## పేకాటలో ఆరుగురు అరెస్ట్

ప్రభాతవార్త, ఆగష్టు 08,లింగాలఘునపూర్;

టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేయడం జరిగిందని లింగాలఘణపూర్ పోలీసులు తెలిపారు. సిరిపురం గ్రామ శివారులోని బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడుతున్నరాని విశ్వసనియ సమాచారం మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు అకస్మీక తనిఖీలు నిర్వహించంగా పేకాటా ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి వారివద్ద రూ 1,15,060 నగదుతో పాటు 6సేల్‌ఫోన్లు, మూడు బైక్‌లు, పేకాట కార్డులు సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో బి కరుణాకర్, ఆర్ లక్ష్మణ్, బి మల్లేష్, సి విజయ్ కుమార్ రెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి, జి ధనరాజ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## గృహలక్ష్మీ ధరఖాస్తుల గడువును పొడిగించాలి: వై.శ్రీనివాస్‌రెడ్డి

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 8 - ప్రభాతవార్త:

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు చేసుకునేందుకు కేవలం మూడు రోజుల వ్యవధి విధించడం సరికాదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన పట్టణ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు హడావుడిగా ప్రకటించడం విస్మయానికి గురి చేస్తుందని అన్నారు.

## రామాలయంలో నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వ ర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి సోమవారం గుంటూరుకు చెందిన బృంధావనం వెంకటాచార్యులు రూ.1,31,000ల విలువ గల చెక్కును దేవస్థాన ఇన్స్ పెక్టర్ కే.రామిరెడ్డికు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన దర్శనాంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





# సంజీవనిలా సహృదయ ఫౌండేషన్ సహకారం

- స్పందించిన సున్నిత మనస్కులు 'తుళ్లుబెల్లు సునీత'
- ఆర్థిక సహాయంతో ఆపన్నహస్తం
- ట్రస్టు నిర్వాహకురాలిపై ప్రశంసల వర్షం
- 'వార్త' కథనంతో ముందుకొస్తున్న దాతలు
- 'వార్త' పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



చుంచుపల్లి, ఆగస్టు 8 - ప్రభాతవార్త: "ఆటో నడిపి కుటుంబాన్ని పోషించే ఆ తండ్రిపై మోయలేని భారం పడింది... చేతికందివచ్చిన కొడుకు తనకు సాయపడతాడని ఆశపడిన తండ్రికి నిరాశే ఎదురైంది... తన కమారుడికి వచ్చిన జబ్బును నయం చేయించేందుకు తాను చేసే కష్టం సరిపోవడం లేదు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టతరం అవుతున్న ఆ తండ్రికి కొడుకుని మంచి వైద్యం చేయించాలని రాత్రింబవళ్లు కష్టపడుతూ ఆటో నడిపి సంపాధించిన సంపాదన మందులకే పరిపోతుంది... ఇలాంటి దయనీయ స్థితిలో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోంది... దాతల కోసం ఎదురుచూస్తోంది.." అంటూ 'వార్తా' దినపత్రికలో వచ్చిన కథనానికి దాతలు స్పందిస్తున్నారు... ఒక్కొక్కరుగా ముందుకొస్తూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు... అసలు బందుమిత్రులు, కుటుంబ సభ్యలను కూడాసరిగా చూసుకోలేని ప్రస్తుత పరిస్థితుల్లో సాటి వారికి సాయం కావాలంటే ఆర్థికంగా సాయపడేందుకు ముందుకు రావడం నిజంగా గ్రేట్ అంటూ పలువురు దాతలను ప్రశంసిస్తున్నారు. ఆర్థిక సాయం అటుంచితే కనీసం మాట సాయం కూడా చేయరు... అలాంటిది ఎవరో ఒకరు ఆపదలో ఉన్నారు... వారికి ఆర్థిక సాయం అవసరం... మీకు తోచినంత సాయం చేయండి అంటూపత్రికల్లో వచ్చే కథనాలకు స్పందించి వారి దాతృత్వంతో చేతనైనంత సాయం చేస్తున్న వారిని పొడిగేందుకు మాటలు సరి పోవంటూ పలువురు చెప్తున్నారు. దేవుడు నేరుగా రా కుండా ఇలా ఎవరో ఒకరి రూపంలో సహాయపడతాడు అనే మాటను వాస్తవం చేస్తున్నారు.



**- సంజీవనిలా 'సహృదయ ఫౌండేషన్' సహకారం**

'వార్త' పత్రికలో వచ్చిన కథనానికి సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు తుళ్లుబెల్లు సునీత స్పందించారు. బాబూక్యాంప్‌కు చెందిన పెరక రాజేష్ కుమారుడు రాహుల్ బోన్‌క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్‌లగడపాటి రమేష్ ద్వారా తెలుసుకున్న ఆమె రూ.25 వేలు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తనవంతుసాయంగా ఆ కుటుంబానికి ఏదో ఒక విధంగా సహాయపడాలని నిర్ణయించుకున్న ఆమె ఈ మేరకు మంగళవారం నాడు ఆ నగదును సదరు కుటుంబానికి అందించారు. బాబూక్యాంప్‌లోని రాహుల్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఈ నగదును నేరుగా అందించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ట్రస్టు నిర్వాహకురాలిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి రెండేళ్లు అవుతుందని, ఈ రెండేళ్లలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. ఆపదలో ఉన్న వారిని సంజీవనిగా ఆదుకోడమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రవి, పుష్పరాజ్, ఈ శ్వర్, ప్రకాష్, కిరణ్, కే. వెంకటయ్య, శంకర్ పాల్గొన్నారు.

**- 'వార్త' పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

'వార్తా' పత్రిక ద్వారా తమకు న్యాయం జరుగుతోందని, తమ కుమారుడి గురించి తెలిసిన వారంతా తమకు ఏదో ఒక విధంగా సహాయ పడుతున్నారంటూ బాధిత కుటుంబ సభ్యులు పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమారుడి గురించి కేవలం తమ బందుమిత్రులు, తమ ఏరియా వారికిమాత్రమే తెలుసునని, కానీ ఇప్పుడు 'వార్తా' పత్రికలో వచ్చిన కథనంతో చాలా మందికి తెలిసిపోయిందని, అందుకే దాతలు ముందుకొచ్చి తమకు ఆర్థిక సాయం చేస్తున్నారంటూ వారు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. అయితే 'వార్తా' పత్రికలో వచ్చిన కథనాలను చూసి తాము స్పందించి ఆర్థికంగా సాయం చేసేందుకు ముందుకొస్తున్నామని దాతలు సైతం చెప్తున్నారు.



## కారుణ్య నియామక పత్రం అందజేసిన జీఎం పర్సనల్ బసవయ్య

**- నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని సూచన**

కొత్తగూడెం, ఆగస్టు 8 - ప్రభాతవార్త: సింగరేణిలో ఉద్యోగం పొందిన వారు నిజాయతీ, క్రమశిక్షణ్ర, నిబద్ధతతో పనిచేయాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నలుగురికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. సెంట్రల్ వర్క్‌షాప్, ఎక్స్‌ప్లొరేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జీఎం పర్సనల్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా మహివర్ధన్, ఎం.పాల్ రాజు, కే.శశితేజ, రిన్నీ సోఫియాలకు నియామక పత్రాలు అందజేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టం అని, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీవైపీఎం సుశీల్‌కుమార్, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్‌లు అజీజ్, స్వప్ననీల్, సింధుశ్రీ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఏరియా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం కృష్ణయ్య, ఏరియా అధికారులు వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, రమేష్, శోభన్‌బాబు, శేషగిరిరావు, శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రిలో కాన్పులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 8



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రి నందు కాన్పులు, ఆపరేషన్లు నిర్వహిం చబడుతున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ మంగళవారం తెలిపారు. 2017 అక్టోబర్ తర్వాత మొదటి సారి ఆసుపత్రిలో ఈ నెల 8న సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పు చేసినట్లు సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ మాలతి, డాక్టర్ శ్రీనివాసరావు పిల్లల వైద్యనిపుణులు, మేయిన్ ఆసుపత్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో బి.ప్రవళికకు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పు చేసినట్లు , తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్పందన, వైద్య సిబ్బంది సారా, పద్మావతి, నాగమణి, సౌందర్యవతి, శంకర్‌బాబు, నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా జయప్రదం చేయాలి

కోల్‌బెల్ట్, ఆగస్టు08, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ కోరారు. జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో మంగళవారం ఈనెల 9, 10 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలకు పెను ప్రమాదం పొంచి ఉందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా పెట్టుబడిదారులైన అదాని, అంబాని వంటి వారికి అమ్ముకం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎన్నో సంవత్సరాలుగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. లాభాల్లో ఉన్న



ఎల్ఐసి, సింగరేణి, ఎయిర్‌లైన్స్, ఓడరేవులు, విశాఖ ఉక్కు, తదితర పరిశ్రమలను నిర్వీర్యం చేసేందుకు పెట్టుబడిదారులకు కట్టబెడు తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణిలో కాంట్రాక్టీకరణ అసలే ఉండదని మాయ మాటలు చెప్పిన అనంతరం సీఎం కేసిఆర్ కాంట్రాక్ట్ విధానంను వేగవంతం చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో బొగ్గు తీసే పని సింగరేణి మాత్రమే చేపట్టాలని, ప్రవేట్ కార్మికులతో పనులను చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్ తమ స్వలాభం కోసం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను జరపటం లేదని, టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో దాట వేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా జనరల్ ఎన్నికల్లో ఓటమి భయంతో ఎన్నికలు సింగరేణిలో జరపటం లేదని అన్నారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో సీఎం కేసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారని, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నదని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ 35 వాటా చెల్లించాలని, దీపావళి బోనస్ , 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ సకాలంలో చెల్లించాలని, సింగరేణిలో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంకటేష్, శ్రీకాంత్, తిరుపతి, జోసఫ్, మెరుగు రమేష్, శివ పాల్గొన్నారు.

## యుద్దనౌక గద్దర్‌కు ఘన నివాళి

కోల్‌బెల్ట్, ఆగస్టు08, ప్రభాతవార్త



ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సోమవారం అంతిమ విద్కోలు పలకగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గద్దర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని కార్మికులు మౌనం పాటించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో గద్దర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మైన్స్ ఇంచార్జీ ఆసీఫ్‌పాషా, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, నాయకులు నారాయణమూర్తి, నవీన్, తిరుపతిరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైలు, తహసీల్దార్‌ను కలిసిన బీజేపీ అర్బన్ కమిటీ

భూపాలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:



భూపాలపల్లి పట్టణ ఠాణా నూతన ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్‌కుమార్, సంధ్యారాణితో పాటు తహసీల్దార్ శ్రీనివాస్‌ను బీజేపీ అర్బన్ కమిటీ మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్‌రెడ్డి, నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, కోరే సుధాకర్, తోట ఓదేలు, రేగళ్ల రవిందర్, కరివేద మనోహర్‌రెడ్డి, పొన్నాల కొమురయ్య, చల్లూరి కిరణ్, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 43 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, ఆగస్టు 8 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.43వేల విలువ గల చెక్కులను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య మంగళవారం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన రాగుల రేష్మకు రూ. 24వేలు, ఆంకం స్వప్నకు రూ. 19 వేల చెక్కులు మంజూరు కాగా.. ఆయన టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మాజీ టౌన్ అధ్యక్షుడు పాండ్రాల వీరస్వామి, నాయకులు పెరుమాండ్ల రవి, చిలుముల రమణాచారి, చేరి రవి, గుండా రవిందర్ రెడ్డి, పులి రవి, అమరేందర్ నాయకులు, పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని లబ్దిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మునిసిపాలిటీ పరిధిలోని 7గురుకి మొత్తంగా రూ. 2,19,000/- విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, చల్ల రేణుక, మంగళపల్లి తిరుపతి, సజ్జనపు స్వామి, నూనె రాజు, మేకల రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణి డెవలపర్స్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 8 ప్రభాత వార్త:



మోరంచ వరద ఉధృతికి సర్వం కోల్పోయిన మోరంచపల్లి గ్రామస్థులకు కళ్యాణి డెవలపర్స్ అండగా నిలిచింది. కళ్యాణి డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ. వేయి విలువ చేసే సరుకులను మంగళవారం 300 మంది కుటుంబీకులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాధవ్, వెంకటేశ్వర్లు, సతీష్, కరం మహేన్‌రావు, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## మోరంచ బాధితులకు నాయిబ్రాహ్మణుల చేయూత

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి వరద బాధితులకు.. కాకతీయ నాయి బ్రాహ్మణులు చేయూతనందించారు. తమ సంఘం ఆధ్వర్యంలో రూ. 6,116/- నగదును బాధితులకు అందించి మానవతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ల రమేష్, పూదరి గోవర్ధన్, మాదాసు దేవేందర్, మురహరి శంకర్, జంపాల తిరుపతి, మాదాసు రాజశేఖర్, సమ్మెట స్వామి, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వంట సామాగ్రి పంపిణీ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో వరద బాధితులకు వ్యాయామ ఉపాధ్యాయులు మంగళవారం వంట సామాగ్రిని పంపిణీ చేశారు. గ్రామంలోని 150 కుటుంబాలకు దుప్పట్లు వంట సామాగ్రి ఉమ్మడి వ్యాయామ విద్యా, ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనూప్‌కర్, కన్నబోయిన సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు ఆర్థికంగా సహకరించాలి

గార్ల, ఆగస్టు8 ప్రభాతవార్త:

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన బారివర్షాలకు ములుగు జిల్లాలలో భారిగా నష్టం వాటిల్లిందని, వరదతాకిడికి సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థికంగా సహకరించి ఆదుకోవాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు కోరారు. ములుగు తుఫాను బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తుఫాను వలన భారిగా కురిసిన వర్షాలకు ములుగు జిల్లాలో వరదప్రవాహాలతో అనేక మంది కొట్టుకపోయి ప్రాణాలను కోల్పోయినారని, అంతేకాకుండా ఇండ్లు కూలిపోయి భారిగా ఆస్తినష్టం జరిగి ఎటువంటి ఆధారం లేకుండా జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రయం కోల్పోయిన వరదబాధితులకు తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి ఆర్థిక చేయూత అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్‌డి మండల నాయకులు సూత్రపు మనోహర్, సిపెహెచ్ గణేష్, మాన్య, దిలీప్, వెంకన్న, తదితరులున్నారు.



# ఘనంగా ఆదివాసి గిరిజన దినోత్సవం

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఏఐసిసి ఆదేశాల మేరకు, తెలంగాణ ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో మంగళవారం ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో నుండి మథర్థెరిస్సా విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఆదివాసి చైర్మన్ బొడ రవినాయక్ మాట్లాడుతూ.. ఆదివాసిలపై హత్యలు, అత్యాచారాలు, హంసాకాండ రోజురోజుకి పెరిగిపోతుందన్నారు. ఇటీవల మణిపుర్ రాష్ట్రంలో గిరిజన ఆదివాసి తెగలపై అక్కడి బిజెపి పార్టీ కులాల మద్య చిచ్చుపెట్టి మారణఖాండను సృష్టించిందని తీవ్రంగా ద్వజమెత్తారు. ఆ రాష్ట్రంలో మహిళలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగించి వారిపై పైశాచికంగా వ్యవహరించినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలోనే బిజెపి పార్టీ వైఖరి ఎంటో అర్ధమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్పార్టీ ఆదివాసి గిరిజనులపై అనేక అక్రమ కేసులు బనాయించి అణగద్రొక్కాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డాడు. తూతూ మంత్రంగా పోడుభూములకు పట్టాలిచ్చి చెతులు దులుపుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే



గిరిజనులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులే తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చుక్కల ఉదయ్చందర్, ముల్లంగిప్రతాప్రెడ్డి, యుగేందర్రెడ్డి, భూక్య విజయ, గుగులోతు నరేష్, శంకర్నాయక్, నారాయణనాయక్, ఐలయ్య, అశోక్, బాలాజీ, రవినాయక్, లింగన్నయాదవ్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

మరిపెడ, ఆగస్టు08, ప్రభాతవార్త



మరిపెడ పట్టణ శివారులోని వై జంక్షన్ వద్ద మంగళవారం తె ల్ల వా ం ు జా వ ు న ఎపి39టివై0783నెంబరు గల ప్రైవేట్ అంబులెన్స్ కల్వర్టును ఢికొట్టిన ప్రమాధంలో బావ మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరిపెడ ఎస్సై ఎన్.జీవన్, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన గజ్జి సంపత్ హైద్రాబాద్లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతిచెందగా ఓ ప్రైవేట్ అంబులెన్స్లో స్వగ్రామానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మరిపెడ పట్టణ శివారుకు రాగానే అంబులెన్స్ అదుపుతప్పి కల్వర్టును ఢికొట్టింది. ఈ ప్రమాదంలో ముందు సీట్లో కూర్చున్న బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన ముద్దసాని సారయ్యయాదవ్(38) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి బార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. అంబులెన్స్ డ్రైవర్ శివ, గజ్జి అప్పయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మరిపెడ ఎస్సై జీవన్ ప్రమాధస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మరో అంబులోన్స్లో ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రమాధంపై విచారణ చేపట్టారు.

# కార్మికులకు వెల్ఫేర్బోర్డు ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు08, ప్రభాతవార్త

పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు వెల్ఫేర్బోర్డు ఏర్పాటు చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి కోరారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారి ఎస్.వెంకటరమణకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో గూడ్స్ డ్రైవర్ల పొట్ట కోట్టే పోర్టర్యాప్, రాపిడో బైక్ యాప్ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్ధికవ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రవాణరంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల రోజురోజుకు ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20లక్షల మంది కార్మికులు రవాణ రంగంలో పనిచేస్తున్నారని, వీరు స్వయం ఉపాధిపై ఆధారపడుతున్నారన్నారు. వెంటనే వెల్ఫేర్బోర్డు ఏర్పాటు చేసి రూ.10లక్షల ప్రమాధభీమా సౌకర్యం కల్పించాలని, డబుల్బెడ్రూం ఇల్లు కేటాయించాలని, కనీస వేతనం జీవో ఎంఎస్ నంబర్ 25ను గెజిట్గా మార్చి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గాడిపెల్లి శ్యామ్, పట్టణ కార్యదర్శి తోట శ్రీనివాస్, కొండ విక్రమ్, ఆజాద్, రమేష్, శ్రీనివాస్, మధు, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి




కురవి, ఆగస్టు08, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజురియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు సుమారుగా 5500కోట్లు పెండింగ్లో ఉన్నాయని దీంతో అనేకమంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పి నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. జిల్లాలో శిథిలావస్తకి చేరుకున్న పాఠశాల, కళాశాలల భవనాలను వెంటనే నూతనంగా నిర్మించాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దిలీప్, రఘు, జగదీష్, సంతోష్, శ్రీనివాస్, జైపాల్, నవీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# యాదవహక్కుల పోరాటసమితి రాష్ట్రప్రచారకార్యదర్శిగా రాజు

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:



యాదవహక్కుల పోరాట సమితి రాష్ట్రప్రచార కార్యదర్శిగా మండల కేంద్రానికి యెందిన సూత్రపు రాజుయాదవ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాజు ఒకప్రకటనలో పెర్కొన్నారు. ఇటివల రాష్ట్రరాజదాని హైదరాబాద్లో జరిగిన యాదవ గర్జన సభలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయఅద్యక్షులు మేక రాములు యాదవ్, రాష్ట్ర యువజన అద్యక్షులు వంశీయాదవ్ చేతులమీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు, సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రవ్యాప్తంగా యాదవుల సమస్యలు, హక్కుల కోసం, పరిరక్షణ కోసం నావంతు కృషి చేస్తానన్నారు.

# సక్రమంగా మందులు వాడుకోవాలి



గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

పైలేరియా బాధితులు వైద్యుల సలహ, సూచనలు పాటిస్తు అందించిన మందులను సక్రమంగా సకాలంలో వాడుకోవాలని ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకీరాణి, ముల్కనూరు ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ అన్నారు. మంగళవారం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైలేరియా బాధితులకు మెడికల్ కిట్టును సర్పంచ్ వట్టం జానకీరాణి, వైద్యులు అవినాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్బంగా వైద్యులు అవినాష్ మాట్లాడుతు అశ్రద్ద చేయకుండా అందించిన మందులను సకాలంలో సక్రమంగా మందులను వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యసిబ్బంది రవూఫ్, సక్కుబాయి, శ్రీహరి, ఇస్మాయిల్బేగ్, తదితరులున్నారు.

# 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

గత15 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్దతిలో సెకండ్ ఏఎన్ఎంలుగా విధులను సక్రమంగా నిర్వర్తిస్తు ప్రజలకు సేవలందిస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని మండలంలోని 2వ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పోస్టుకార్డులపై ముఖ్యమంత్రి కెసిఆర్కు లేఖలు రాసారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రజల ప్రాణాలను నిలపడానికి మా ప్రాణాలను ఎదురెడ్డి ఆదుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ ఎంలను రెగ్యులర్ చేసి ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు పిహెచ్సి 2వ ఏఎన్ఎంలు పార్వతి, జయ, సునిత, శాంతబాయి, కవిత, ఇంద్రజ, సడాలి, వి.సునిత, దివ్య, తదితరులున్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు



మరిపెడ, ఆగస్టు08,ప్రభాతవార్త

పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంతోపాటు వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మున్సిపాలిటి చైర్పర్సన్ సింధూరకుమారి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటి హాలులో మరిపెడ ఐసిడిఎస్ సిడిపివో శిరీష ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గర్భిణీలకు స్త్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసన కార్యక్రమాలను చేపట్టారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. పిల్లలకు డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకున్నట్లైతే తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ సంపూర్ణంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ కమీషనర్ రాజు, సెక్టార్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, ఆగస్టు08, ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం చేయదలచిన వారు ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నందు సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశానుసారం గృహలక్ష్మి పథకం కొరకు ధరఖాస్తు చేసుకునే వారు మొదటగా మహిళలు /వితంతులవులు వారి పేరున ఉన్న స్థలానికి సంబందించి రిజిస్టేషన్ కాగితం జీరాక్స్, కుల దృవీకరణ పత్రం, ఆధాయ దృవీకరణ పత్రం, ఆహారభద్రతకార్డు, ఆధార్కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో మున్సిపల్ కార్యాలయంలో గాని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గాని ఏర్పాటు చేసిన ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్ యందు ఈ నెల 10వ తేదీ సాయంత్రం లోగా ధరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ధరఖాస్తు చేయని వారికి గృహలక్ష్మి పథకం వర్తిందన్నారు.

# విద్యార్థులకు రాగిజావ, బెల్లం ప్యాకేట్లు

నెల్లికుదురు, ఆగష్టు 8, ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా విద్యార్థులకు ప్రభుత్వం పొద్దున టిఫిన్‌లో రాగిజావను అందిస్తున్నట్లు స్థానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో వివిధ పాఠశాలలకు రాగిజావ,బెల్లం ప్యాకేట్లను పంపిణీ కార్యాక్రమాన్ని ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సన్న బియ్యంతోపాటు మధ్యాహ్న భోజనం అందివ్వటంతో పాటు వారానికి మూడు సార్లు కోడిగుడ్లను పెడ్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో ఏకాగ్రత ఉంటుందని బావించిన ప్రభుత్వం



కోడిగుడ్లు,రాగిజావ,బెల్లం వంటి వాటిని విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఎచ్ఎంలు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి,శ్రీధర్, ఇంద్రసేనారెడ్డి,బి లక్ష్మన్, క్రిష్ణమూర్తి, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్, సిఆర్‌పిలు,కంప్యుటర్ అఫరేటర్ ఎచ్ ఉపేందర్, మెస్సెంజర్ రత్నపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో అడుగులు వేయాలి

తొర్రూరు,ఆగస్టు 08,ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం తథ్యమని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కుప్పాల గణేష్ అన్నారు.వెలికట్ట వాసి ఎన్ఆర్ఐ ఆబోతు మధు విజ్ఞప్తి మేరకు లండన్‌కు చెందిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గణేష్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,నితిన్ ఫౌండేషన్,మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్‌లను సందర్శించి విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ కీలకమని లక్ష్యం,ఆత్మవిశ్వాసం రెండు ఉంటే సాధించలేనిది ఏది ఉండలేదని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతి పరిజ్ఞానంలో సెల్‌ఫోన్స్ ఎంత వరకు వినియోగించుకోవాలో అంతవరకు మాత్రమే వాడుకోవాలన్నారు.అందుకు స్వీయ నియంత్రణ అవసరమన్నారు.అందరికన్నా మనల్ని అమితంగా ప్రేమించేది మన తల్లిదండ్రులన్న విషాయాన్ని మరువకూడదని వారికి ఇచ్చే స్థానం ఎప్పుడు ఉన్నతంగా ఉండాలని సూచించారు.వీటన్నింటితో పరిపూర్ణమైన వ్యక్తిత్వం వికాసం ఏర్పడుతుందన్నారు.ఇద్దరు పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చే వరకు పూర్తి ఖర్చులు భరిస్తానని గణేష్ హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు,తొర్రూరు హెచ్ఎం బి వి రావు,గురూ_తరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

ఇనుగుర్తి, ఆగష్టు 8, ప్రభాతవార్త



కేసిఆర్‌కు మద్యం ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని మండల కాంగ్రేస్ నాయకులు గుజ్జు బాబురావు,బైరు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....వైన్సు షాపులకు ధరఖాస్తు చేసుకోవడానికి 15రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం, గృహాలక్ష్మి ఇండ్లకోసం ధరఖాస్తు చేసుకోవడానికి కేవలం 3రోజులు అంటే ఈనెల 10వరకే ఇవ్వడంతో అభివృద్ధిపై కేసిఅర్‌కు ఏపాటి శ్రద్ధ ఉందో తెలుస్తుందన్నారు. ఈ మూడు రోజుల్లో గృహాలక్ష్మి పథకానికి కావాల్సిన సర్టిఫికేట్లు ఏలా వస్తాయని ప్రశ్నించారు. కేసిఅర్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ఇస్తున్నట్లే చేసి,గడువు లేదనే తీరిందనే సాకుతో ప్రజలను మోసం చేయడానికి కుట్రపన్నారన్నారు. ఇప్పటికైన గృహాలక్ష్మి పథకం ధరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని డిమాండ్ చేశారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

రాష్ట్రకమిటి పిలుపు మేరకు విధులను బహిష్కరించి గత34 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్యదర్శులు సంఘం మండల అద్యక్ష, కార్యదర్శులు కిషన్‌నాయక్, రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ ప్రాంతాలలో పారిశుద్ధ్యపనులు నిలిచిపోయాయని, పంచాయితీ పరిధి పనులకు ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం కనికరించి సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని వారు కోరారు. పంచాయితీ కార్యదర్శులు లలిత, సరిత, కుమార్, అనిల్, రాజేందర్, సురేందర్, వెంకటేష్, వెంకటేశ్వల, అభిలాష్, సంఘీభావం తెలపగా, సంఘం రాష్ట్ర, మండల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, పిడమర్తిదాసు సమ్మెలో ఉన్నారు.

## నిరుపేద రైతులకు లేగదూడల పంపిణీ

తొర్రూరు రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త



మండలంలోని జికెతండాలో 10మంది గిరిజన రైతులకు తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్‌అగర్వాల్ కోడె దూడెలను మంగళవారం పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ గోశాల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిరుపేద రైతులను గుర్తించి పాడిగేదెలతోపాటు పశువులకు కావాల్సిన పశుగ్రాసం కూడా అదంఇంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. గోమయంతో తయారుచేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజలు అనేక పండ్లమొక్కలు, వాతావరణ కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్‌లో తయారుచేయడం జరిగిందని మహిళలందరు ఈ రాఖీలు వాడి పర్యావరణాన్ని రక్షించే విధానంలో భాగస్వాములు కావాలని తెలిపారు. గ్రామసర్పంచ్ బానోత్ అచ్చమ్మ, సోమ్లనాయక్, గోశాల నిర్వహకులు సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పంటలసాగుపై దృష్టి సారించాలి

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకుంటు లాభసాటి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థిక పరిపుష్టి పొందాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఉద్యాన అధికారి అరుణ్ అన్నారు. మంగళవారం మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలోని ఆయిల్‌ఫాం పంటలను క్షేత్రసాయిలో సందర్శించి పలుసూచనలు చేశారు. ఎకరాకు 60 ఆయిల్‌ఫాం మొక్కలకు గాను ఒక్కొక్క మొక్క 194రూ.లలో ప్రభుత్వం అందించే సబ్సిడీ పోగా 20రూ.లు చెల్లించి మొక్కలన పొంద వచ్చున్నారు. మొక్కలు నాటిన 3సంవల్సరాల పాటు ప్రతి సంవత్సరం 4200రూ.లు ఎకరాలకు మేయింటనెన్స్ కింద అందించబడుతుందన్నారు. డ్రిప్‌ఇరిగేషన్ కొరకు ప్రభుత్వం ఎస్సి, ఎస్టి రైతులకు నూరుశాతం, ఇతరులకు 90శాతం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. మిరప,,పెసర, వేరుశనగ, మినుములను అంతరపంటలగా మూడు సంవత్సరాలు వేసుకోవచ్చున్నారు. ఆయిల్‌ఫాం పంట దిగుబడి గరిష్టంగా12నుండి 14టన్నులుగా వస్తుందని లాభసాటిపంటగా ఆయిల్‌ఫాం పంటగా చెప్పుకోవచ్చని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతులు, తదితరులున్నారు.



# తొర్రూరు వార్త

## నఖిలీ ఎరువులు,విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

నర్సింహులపేట,ఆగష్టు 8, ప్రభాతవార్త



ప్రభుత్వం నిబంధనల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా విత్తనాలు ఎరువులు,పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ శోభన్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మిఫర్టీలైజర్స్ అండ్ పెస్టీసైడ్ షాపును తనిఖీ నిర్వహించారు.ఈ మేరకు స్టాక్‌బోర్డు నిర్వాహాణ సక్రమంగా లేకపోవడంతో ఐదు రోజులపాటు షాపు మూసివేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఓ జావిద్,రామకృష్ణ,ఏఈఓ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తుల స్వీకరణ

నర్సింహులపేట, ఆగష్టు 8, ప్రభాతవార్త




గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తహశీల్దార్ వివేక్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ధరఖాస్తు చేసుకునే వారు తహశీల్దార్ లేదా ఎంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తు ఫారమ్‌తోపాటు సంబందిత దృవీకరణ పత్రాలను జతచేసి అందచేయాలని సూచించారు.సూఫరిన్‌డెంట్ సంజీవ, అర్ఐ సైదులు, విఅర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో,వీడియోగ్రాఫర్స్‌మండల కమిటీ ఎన్నిక

తొర్రూరు,ఆగస్టు 08,ప్రభాతవార్త

తొర్రూరు మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎలక్షన్ కమిటి మెంబర్స్ కల్లూరి నాగేంద్రచారి,బొల్లోజు హరిమోహనచారిలు తెలిపారు.నూతన అధ్యక్షుడిగా మేరుగు కర్ణాకర్ కార్యదర్శిగా కాసర్ల రవికుమార్,కోశాధికారిగా పస్తం సాయికిరణ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కమిటి 2023 నుండి 2026 సంవత్సరం వరకు కొనసాగుతుందన్నారు.అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన కర్ణాకర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహాకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మాచర్ల వెంకన్న,నల్ల ఎల్లారెడ్డి,వేముల వెంకటాద్రి తదితరులు పాలత్గొన్నారు.



# సామర్థ్యాలను గుర్తించి భోధించాలి

**గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**



తరగతి గదుల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా విద్యాభోధన చేయాలని తొలిమెట్టు జిల్లా అబ్జర్వర్ సదయ్య అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు వారం రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని మంగళవారం ముగించారు. ముగింపు కార్యక్రమానికి హాజరైన సదయ్య మాట్లాడుతూ తెలుగు, గణితము, ఆంగ్ల సబ్జెక్టులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మాడ్యూల్స్ ఆధారంగా ఇచ్చిన శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని తరగతి గదుల్లో విద్యార్థి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అతను చదువుతున్న తరగతికి సంబంధించిన విద్యా సామర్థ్యాలను ఆ సంవత్సరంలోనే సాధించేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు చేపట్టాలని, చదువుల్లో వెనక బడిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు మార్గదర్శకుడిగా ఉండాలని కోరారు. ఈ శిక్షణా శిబిరంలో మండలానికి చెందిన 63 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా చివరిరోజు శిబిరంలో ఎమ్మీఓ శ్రీదేవి, కోర్సు డైరెక్టర్ హనుమంతరావు, క్యాంపు ఇంచార్జి పోదెం కాంతారావు

## ఉపాధ్యాయుల కోసం కలెక్టర్‌కు వినతి

**గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ఆ గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం కలక్టరేట్‌కు తరలివెళ్లిన గ్రామస్తులు జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి పాఠశాలలో నెలకొన్ని ఉన్న ఉపాధ్యాయుల కొరత గురించి వివరించడంతో పాటు వినతిపత్రం అందజేసారు. కాగా జిల్లా కలెక్టర్ తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారని, రెండు రోజుల్లో పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలలో మొత్తం 520 మంది విద్యార్థులు 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తుండగా ఇంత కాలంగా అందులో పని చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదని, ఉపాధ్యాయులు లేక, పాఠాలు భోధించేవారు లేక విద్యార్థులు చదువులో వెనకబడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని కొన్ని రోజులుగా జిల్లా విద్యాశాఖాధికారిని, ఎమ్మెల్యేను కలిసి సమస్యపై మాట్లాడుతున్నామని వారు తెలిపారు. అయినా ఫలితం లేకపోవడంతో చివరికి మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగిందని తెలిపారు. అంతకు మందు అదేరోజు మళ్లీ డిఇఓను, ఎమ్మెల్యేను కూడా మరోమారు కలిసినట్లు వారు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో సామల చంద్రమౌళి, దామెర స్టాలిన్, కత్తి వెంకన్న, నాగెల్లి స్వామి, దేవేందర్, సూర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రేస్ జిల్లా కమిటీలో మంగపేటకు ప్రాధాన్యం

**జిల్లా ప్రచార కార్యదర్శిగా చింతా పున్నారావు**

**మంగపేట ఆగస్టు8, ప్రభాతవార్త**

ములుగు జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు సోమవారం ప్రకటించిన జిల్లా కమిటీలో మంగపేట మండలానికి పెద్ద పీట వేశారు. 72మందితో జిల్లా కమిటీలో మంగపేట మండలానికి చెందిన 13మంది కాంగ్రేస్ పార్టీ సీనియర్లకు అవకాశం కల్పించారు. జిల్లా కమిటీలోకి నూతనంగా ఉపాధ్యక్షులుగా రాజుపేటకు చెందిన వల్లెపల్లి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రామచంధ్రునిపేటకు చెందిన వెంగళబుచ్చిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధిగా దోమెడకు చెందిన అయ్యోరి యానయ్య, జిల్లా ప్రచార కార్యదర్శులుగా రమణక్కపేటకు చెందిన కోడం బాలక్రిష్ణ, కమలాపురానికి చెందిన చింతా పున్నారావు, కార్యనిర్వాక కార్యదర్శిగా కమలాపురంకు చెందిన శిద్దంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులుగా కోమటిపల్లి గ్రామానికి చెందిన దామెర సారయ్య, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, కమలాపురానికి చెందిన తూడి భగవాన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంఘంపల్లికి చెందిన వేములవాడ సాంబశివరావు, మల్లూరు గ్రామానికి చెందిన గడ్డం చిరంజీవి, కమలాపురానికి చెందిన ఆకు పవన్‌కుమార్ వీరికి జిల్లా కమిటీల్లో స్థానం కల్పించారు. మంగపేట మండలంపై కాంగ్రేస్ జిల్లా నాయకత్వం ముఖ్యంగా ఎమ్మెల్యే సీతక్కకు ఉన్న అభిమానాన్ని మరోసారి నిరూపించారని పార్టీ నాయకులు తెలుపుతున్నారు. జిల్లా కమిటీలోకి తీసుకున్న నాయకులకు మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్ల మీద నెంబర్ ప్లేట్ లేని వాహనాలు

- నేతల బండ్లకు నెంబరుండదు
- కొందరిది హోదానే నెంబర్ ప్లేట్
- సామాన్యులకు అర్ధగంటకు పైగా సోదా

**పరకాల- ప్రభాతవార్త**



నెంబర్ ప్లేట్ లేని వామనాలను నడుపరాదని నిషేదంక్షలు ఉన్నాయి. అయితే అమలు మాత్రం పరకాల ప్రాంతంలో కానరాదు. రోడ్లమీద యథేచ్చగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు తిరుగుతున్నా ఆర్టీఏ అధికారులు గానీ చీటికిమాటికి వాహనాలు తనిఖీలు చేసి పోలీసులకు గానీ అవి కనిపించవు. ఎందుకంటే ఆ వాహనాలు అధికార పార్టీకి చెందిన వారివి కావడం గమనార్హం. మరికొందరు పాత్రికేయుల వాహనాలను కూడా నెంబర్ ఉండదు దాని స్థానంలో వారి హోదా మాత్రమే ఉండడం గమనార్హం. అలాంటి నెంబర్ ప్లేట్ వాహనాలు నడిరోడ్డు మీద పార్కింగ్ చేయడం గంటలు తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్న పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ నెంబర్ ప్లేట్ లేని వాహనం ఎవరినైనా డీకొంటే కనీసం సాక్షాదారం కూడా లేకుండా పోతుంది. గుర్తు తెలియని వాహనం డీకొని గాయాలతో మరణం సంభవించినా కేసు దర్యాప్తు సమీపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల విషయంలో అధికార పార్టీకి చెందిన వారివే కదా అని వదిలేయడం ఇక్కడ ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. ఇతరాత్ర వివరాల సోదా చేయడానికి అర్ధగంట నుంచి గంట దాకా నిలిపివేసి ఇక్కట్ల పాలు చేయడం మరొకటి లేదు. దానికి తోడు కొన్ని వాహనాలకు అన్ని ఉన్నా కొంత మొత్తంలో జరిమాన విధించడం షరా మాములుగా మారింది. దీంతో పోలీసు కేసుల లెక్కలో సంఖ్య పెంచుకోవడానికి వాహనదారులకు నానాయాతన పడతారని, ముఖంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై, నడిరోడ్డుపై వాహనాల పర్కింగ్‌పై దృష్టి సారించాల్సిన వసరం ఎంతో ముఖ్యం. ఇందుకు గాను ప్రధాన కూడళ్ల జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమించాల్సిన అవసరం ఉందని వివిధ ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటింటికి బీజేపీకి అనూహ్య స్పందన

**పరకాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**




పరకాల పట్టణంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని బూత్ నెంబర్ 41లో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొని ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమకు చెబితే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 9 సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం హయంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మరో మారు బిజెపి ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వామేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పెండల రామకృష్ణ, ఇంచార్జి గాజుల నిరంజన్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, జిల్లా నాయకులు మారేడుగొండ భాస్కర్ చారి, 42వ అధ్యక్షుడు దామ సతీష్, మాజీ అధ్యక్షుడు అల్లాడి సతీష్, ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయండి

**గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త**



కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతునారు. గూడూరు పట్టణ శివారులోని కోడిచెరువు అలుగుల ప్రాంతంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ కొరకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ పది రోజుల క్రితం కాలిపోయిందని, దాని వల్ల వ్యవసాయ పంపుసెట్లు ఉపయోగంలో లేక ట్రాన్స్‌ఫార్మర్ కింద సాగవుతున్న భూముల్లో నాట్లు వేసే పని ఆలస్యమవుతున్నదని రైతులు తెలిపారు. నీళ్ల లేక భూమి నెర్రలు బాస్తున్నదన్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ కింద మొత్తం 16 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, సుమారు 25 ఎకరాలు సాగవుతుందని రైతు మేర్గు కట్టమల్లు తెలిపారు. విదుత్‌శాఖ వారు వెంటనే స్పందించి జాప్యం చేయకుండా తమకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై స్థానిక విద్యుత్ ఎఇ ప్రణీత్‌ను ప్రశ్నించగా ట్రాన్స్‌ఫార్మర్ రిప్లేస్‌మెంట్‌కు చర్యలు తీసుకుంటున్నామని, బుధవారం ఆ పని పూర్తవుతుందని తెలిపారు.

## లయన్స్‌క్లబ్ కార్యవర్గ ఎన్నిక



**కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

లయన్స్‌క్లబ్ కేసముద్రం శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. నూతన కార్యవర్గాన్ని క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ టి.లక్ష్మీనర్సింహరావు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బెజ్జం ప్రేమ్‌కుమార్, కార్యదర్శిగా పరాంకుశం శ్రీహరి, కోశాధికారిగా శామకూరి నర్సయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం మెరుగైన సేవా కార్యక్రమాలు చేపడతామని నూతన కార్యవర్గ ప్రతినిధులు తెలిపారు. తమ నియామకాలకు సహకరించిన క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీ డాక్టర్ వి.శారద, జడ్సీ డాక్టర్ వి.సుధాకర్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు రాగి జావ పంపిణి



**కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం రాగి జావ పంపిణి చేసారు. ఈమేరకు ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా జావను విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం రాగిజావ పంపిణి కార్యక్రమం చేపట్టిందని, దీనిని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సిహెచ్ వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యకలాపాల భవనాలకు స్థలాలను గుర్తించాలి



**మహబూబాబాద్, ఆగస్టు08, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భవించడంతో ప్రజా అవసరాల నిమిత్తం కార్యకలాపాలను విస్తృత పరిచేందుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఒసిలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధానంగా జిల్లా గిరిజన ప్రాంతమని, వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్ రైతులకు ఇబ్బందికరంగా ఉందని అందుకు అనుగుణంగా మార్కెట్‌ను విస్తరింప చేసుకోవాల్సిన ఆవశ్యక్త ఉందన్నారు. విశాలమైన వ్యవసాయ మార్కెట్ నెలకొల్పేందుకు సుమారు 20ఎకరాల స్థలం అవసరమని స్థలాన్ని గుర్తించి మ్యాపుతో సహా అందజేయాలని రెవెన్యూ సర్వే అధికారులకు సూచించారు. అదేవిధంగా గిరిజన భవన్, అంబేద్కర్‌భవన్‌కు ప్రభుత్వ స్థలం కేటాయించిందన్నారు. పోలీస్‌శాఖ వారికి పరేడ్ కొరకు గ్రౌండ్ అవసరమని రన్నింగ్ ట్రాక్ నిర్మించాల్సిన అవసరం ఉందని అందుకు కావాల్సిన స్థలాన్ని గుర్తించి మ్యాపులతో సహా అందజేయాలన్నారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న మెకానిక్ షటర్స్‌ను తరలించేందుకు ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు కావాల్సిన స్థలాన్ని గుర్తించి మ్యాపులతో ఇవ్వాలన్నారు. అలాగే కమ్యూనిటి హాల్స్ కూడా నిర్మించాల్సి ఉందని వాటికి కూడా స్థలాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అడిషనల్ ఎస్పి చెన్నయ్య, తహశీల్దారు ఇమ్మానియేల్, సర్వే, సంబందిత సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల కేంద్రాలపై పట్టింపేది ?

### కేంద్రాల నిర్వహణ అధ్వానంగా మారిందని ఆరోపణలు
### కాటాపురం కేంద్రం -1 మూసి ఉంది ఎందుకో ..?
### విద్యార్థులు తల్లిదండ్రులు, అధికారులను ప్రశ్నించినప్పటికి నిర్లక్ష్యమేనా ..?
### కలెక్టర్‌ను సంప్రదిస్తామని గ్రామస్తులు హెచ్చరిక

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలపై పట్టింపేలేకుండా పోయిందని, పలువురు ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రగతి అంగన్‌వాడీ కేంద్రాలపైనే ప్రచార ఆర్భాటాలే తప్ప విద్యార్థులకు విద్యబుద్దులు చెప్పి అక్షరాస్యతను పెంచిన దాఖలాలు కనిపించడం లేదంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని కాటాపురం -1 కేంద్రం చాలా రోజులుగా మూతబడి ఉండడంపై అంతర్యం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గత నెలలో జరిగిన మండల సభలో సైతం కాటాపూర్ -1 అంగన్‌వాడీ కేంద్రం తీరుపై



సీడీపీవోను ప్రజాప్రతినిధులు అడిగారు. వారం రోజుల్లో కేంద్రం మూతపడకుండా ఇంచార్జ్ టీచర్‌ను పంపిస్తామని పిల్లలను తీసుకువచ్చే విధంగా ఆయాను ఏర్పాటు చేస్తామని సమాధానం చెప్పినట్లు తెలిపారు. సీడీపీవో ఇచ్చిన గడువు మాత్రం దాటిపోతున్నప్పటికి కేంద్రం తెరవలేదని విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి.

ఇప్పటికైనా సీడీపీవో కానీ, సూపర్‌వైజర్ కానీ, స్పందించి ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని నడిచే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అప్పటికి పట్టించుకోకపోతే కలెక్టర్‌ను సంప్రదించి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## ప్రమాదాలు జరిగితే సత్వర స్పందన

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



గణపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త:

ప్రమాదాలు జరిగితే సత్వరంగా స్పందిం చేందుకు పోలీసు విపత్తు రక్షక దళాలు పని చేస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువలో 20 మంది సభ్యులతో కూడిన పోలీసు విపత్తు రక్షక దళాలు ప్రమాదాలు జరిగితే రక్షన ఎలా ఉంటుందో రిహార్సల్ నిర్వహించగా.. ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎస్పీ పుల్లా కరుణాకర్‌కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తులు, కాపాడేందుకు జిల్లా పోలీసు విపత్తు రక్షక దళాలు పని చేస్తాయని, వరదల సమయంలో కలెక్టర్, ఎస్పీలు ఎంతో అద్భుతంగా పని చేశారని కొనియాడారు. కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో రెస్క్యూలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు జిల్లా పోలీసుశాఖలో చురుకైన యువ పోలీసులకు శిక్షణ ఇచ్చి, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ వరదల నేపథ్యంలో జిల్లాలో ఏదైన ప్రమాదాలు సంభవిస్తే పోలీసు డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్సుతో సత్వర సాయం, రెస్క్యూ, ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ అశోక్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ రాములు, చిట్యాల సీఐ వేణుచందర్, గణపురం ఎస్సై సాంబమూర్తితో పాటు మండలంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీకి మూడు రోజులు మందుబాబులకు పరిహేను రోజులు

### మద్యం విక్రయాలపై ఉన్న సోయి సాయాన్యులపై లేదు
### తాగుబోతు కెసిఆర్ కు ఇంతకన్నా మంచి ఆలోచన వస్తుందా
### పేరుకే సంక్షేమ పథకాలు గాయి గత్తర్ తోనే సమయం వృధా
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ఆగష్టు 08 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు గృహలక్ష్మి పేరుతో ఇండ్ల నిర్మానాలకు నిధులు విడుదల చేస్తున్నాం అని గోప్పలు చెప్పుకునే కెసిఆర్ గృహలక్ష్మి అప్లికిషన్లు మూడు రోజుల్లో ఎలా అవుతాయో ప్రజలకు చెప్పాలని మండిపడ్డాడు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గృహలక్ష్మి అప్లికేషన్ సెంటర్లో సందర్శించి ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని తాగుబోతులుగా చేసే మద్యం టెండర్లకు 15 రోజులు ఇచ్చిన నీకు గృహలక్ష్మీకి మూడు రోజులు ఇవ్వడం కొంచమైనా సిగ్గు ఉండాలని అన్నారు. నీకు సోయిలేదు నీ ఎమ్మెల్సీ మంత్రులు ఎంపీలకు నీ భజన మండలికి సోయిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అటల్ బిహారి ఆవాస్ యోజన తెలంగాణ లో అమలు చేస్తే ఈ తొమ్మిదేళ్లలో ఎందరో ఇండ్లు లేని నిరుపేద్దలకు ఇండ్లు వచ్చేవి అన్నారు. ఎన్నికలకోసం నాటుగు నలల ముందు గయి గత్తరతో గృహలక్ష్మి ఆనాలైన్ అప్లెకేషన్ విడుదల చేస్తే ప్రజలు కొట్టుకోవాలా అని ప్రశ్నించారు. కెసిఆర్ నువ్ చేసే కుటిల రాజకీయం తెలంగాణ ప్రజలు మేధావులు యువత గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బిఆరెస్ ను బొంద పెట్టడం కాయమని అన్నారు. వెంటనే గృహలక్ష్మి అప్లికేషన్ గడువు పెంచాలని లేకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా అంబరీష్



**మహబూబాబాద్, ఆగస్టు08, ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ అంబరీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.శశాంకను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## గృహలక్ష్మి పథకం గడువు పొడిగించాలి

### గ్రామసభల్లోనే దళిత, బీసీ బందు ఎంపిక జరగాలి
### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి



**ప్రభాతవార్త- హన్మకొండ:**

పేదల ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన గృహలక్ష్మి పథకం గడువు పొడిగించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం కాజిపేటలోని ఆర్‌ఎస్‌నగర్, ఏఆర్‌ఆర్ నగర్ కాలనీలను సిపిఐ నాయకులతో కలిసి సందర్శించారు. పేదలు, జీవో 58, 59 కింద దరఖాస్తు చేసుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు పేదల కాలనీలలో మౌళిక సదుపాయాలు అందుతున్నాయో... లేదో అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చాడ వెంకట్‌దరెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం తూతూ మంత్రంగా ముగించాలని చూస్తున్నదని అన్నారు. లబ్ధిదారులు కుల, ఆదాయ, దృవీకరణ పత్రాలు తీసుకువచ్చేందుకు వారం రోజుల సమయం పడుతుందని, ఈ దృష్ట్యా గడువును మరో 15 రోజులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బొట్టు బిక్షపతి, రాసమల్ల దీనా, బి. రాజమణి, ఎస్.స్వరూప, కుమార్, చందర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషనల్ మెథడాలజీని నిర్మాణాత్మకంగా అందించేది ఎఫ్‌ఎల్‌ఎన్

### డిఈఓ వాసంతి

**దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం ద్వారా ప్రాథమిక స్థాయి విద్యార్థులు, మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న తొలిమెట్టు 2.0 శిక్షణా తరగతులను డిఈఓ వాసంతి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఓ వాసంతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణాతరగతులను సద్వినియోగం చేసుకోవాలని,తద్వారా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులందరూ సంసిద్ధులు కావాలని తెలిపారు. బహుళ తరగతి బోధన చేసే మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఎఫ్‌ఎల్‌ఎన్ అమలు చేయడంలో గత సంవత్సరం ఉపాధ్యాయులు కొంత ఇబ్బందులు పడ్డారని, ఈ సంవత్సరం ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అన్ని రకాల మాడ్యూల్స్, వర్క్‌షీట్స్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్పీలు శ్రీనివాస్, సుల్తానాబేగం, కైలాసం, నవీన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

